**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ
# సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 23-08-2025 | సంపుటి : 11 | సంచిక : 198 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

## సాస్కి కింద అదనంగా ఐదు వేల కోట్లు ఇవ్వండి

### ఢిల్లీలో చంద్రబాబు



అమరావతి, ఆగస్ట్ 22 : ఢిల్లీ వెళ్లిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ (శుక్రవారం) కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రాష్ట్రంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటివరకు ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయం పథకం కింద రూ. 2,010 కోట్లు లభించాయని తెలిపారు.రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం అదనంగా రూ. 5,000 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రికి వినతి పత్రం సమర్పించారు. అలాగే 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగిల్ నోడల్ ఏజెన్సీ ప్రోత్సాహక పథకం మార్గదర్శకాల ప్రకారం రూ. 250 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై తగు ఉత్తర్వులు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.తూర్పు ప్రాంత రాష్ట్రాల సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం ప్రకటించిన పూర్వోదయ పథకాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి..ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం పొందగలదని తెలిపారు. దీని విధివిధానాలు రూపొందించి త్వరగా ఈ పథకాన్ని అమల్లో తేవాలని ముఖ్యమంత్రి కోరారు.



## క్రిమినల్స్ జైళ్లలో ఉండాలి, అధికారంలో కాదు.. బెంగాల్ ర్యాలీలో మోదీ


కోల్‌కతా: తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజుల పాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంతులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే కొత్త బిల్లును తృణమూల్ కాంగ్రెస్ (౧ఓఅ) పార్టీ వ్యతిరేకించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. క్రిమినల్ మంత్రులు ఉండాల్సింది జైళ్లలోనే కానీ అధికారంలో కాదని అన్నారు. రాబోయే బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఎన్నుకోవడం ద్వారా మార్పు తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రూ.5,200



కోట్ల విలువైన మూడు కీలక మెట్రో మార్గాలతో సహా మౌలిక వసతుల ప్రాజెక్టులను ప్రధాని శుక్రవారనాడిక్కడ ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో అధికార టీఎంసీపై నిప్పులు చెరిగారు.'ఒక పీఎం కానీ సీఎం కానీ జైలు పాలయితే వారిని డిస్మిస్ చేసే లీగల్ ప్రొవిషన్ లేదు. నిస్సిగ్గుగా జైలులో ఉండి మరీ కొందరు అధికారం నడుపుతున్నారు. టీచర్ రిక్రూట్‌మెంట్ కుంభకోణంలో ఒక టీఎంసీ మంత్రి ఇప్పటికీ జైలులోనే ఉన్నారు. ఆయన తన పదవికి రాజీనామా చేయడానికి ఇష్టపడటం లేదు' అని మోదీ తప్పుపట్టారు. పార్లమెంటులో ప్రతిపాదిత బిల్లును మోదీ సమర్థిస్తూ, నేరచరిత్ర ఉన్న వారిని ఎన్నికల్లో పోటీ చేయకుండా ఈ బిల్లు అడ్డుకుంటుందని, జైలు నుంచి ఆదేశాలు ఇవ్వడం కుదరదని అన్నారు. కొన్ని పార్టీలు ప్రజల ఆకాంక్షలను, గౌరవం, అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తూ కేవలం ఓటు బ్యాంకుగానే వారిని పరిగణిస్తున్నారని తప్పుపట్టారు.

## ఎరువుల కొరత లేకుండా చర్యలు

**కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**
**విజిలెన్స్, అధికారులను అప్రమత్తం చేసిన సిఎం**
**ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కలెక్టర్లకు సిఎస్ ఆదేశం**



అమరావతి,ఆగస్ట్22: రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం సమిక్ష చేశారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని సీఎం సూచించారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు– ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా...రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన చెందొద్దని వ్యవసాయ శాఖ భరోసా ఇస్తోంది. అవసరానికి మించి ఎరువులు అందుబాటు–లో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని అధికారులు చెప్పారు. గతం కంటే ఇప్పుడు ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. అలాగే రైతులు కూడా అవసరానికి తగ్గట్టే యూరియాను కొనుగోలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. రైతుల ఎరువుల అవసరాలను తీర్చేందుకు... సమయానికి, సమృద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వ్యవసాయ శాఖ స్పష్టం చేస్తోంది. క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టిందని చెప్పారు. అలాగే ధరలు పెరగకుండా చూస్తున్నామని అధికారులు చెబుతున్నారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ప్రణాళికలతో ఎరువుల సరఫరా చేపట్టింది. గత ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 8,76,928 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ సంవత్సరం అదే కాలానికి 10,96,239 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగమయ్యాయి. అంటే, గత సంవత్సరం కంటే 2,19,311 మెట్రిక్ టన్నులు అధికంగా ఎరువులను రైతులు కొనుగోలు చేశారు. యూరియా వినియోగం 2024లో 3,74,290 మెట్రిక్ టన్నుల నుంచి ఈసారి 4,57,727 మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇది 83,436 మెట్రిక్ టన్నుల అధిక వినియోగాన్ని సూచిస్తోందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. డీఏపీ వినియోగం 1,17,582 మెట్రిక్ టన్నుల నుంచి 1,37,884 మెట్రిక్ టన్నులకు పెరిగి 20,302 మెట్రిక్ టన్నుల పెరుగుదల కన్పిస్తోన్న విషయాన్ని అధికారులు వివరిస్తున్నారు. పొటాష్ వినియోగం 39,054 మెట్రిక్ టన్నుల నుంచి 54,276 మెట్రిక్ టన్నులకు పెరిగి 15,222 మెట్రిక్ టన్నుల మేర పెరిగిందని అధికారులు చెబుతున్నారు. ఇక కాంప్లెక్స్ ఎరువులు 2,83,866 మెట్రిక్ టన్నుల నుంచి 3,74,229 మెట్రిక్ టన్నులకు చేరి 90,363 మెట్రిక్ టన్నుల వినియోగం ఎక్కువైంది. సూపర్ ఫాస్ఫేట్ వినియోగం కూడా 62,136 మెట్రిక్ టన్నుల నుంచి 72,123 మెట్రిక్ టన్నులకు పెరిగి 9,987 మెట్రిక్ టన్నుల పెరుగుదల కనబరిచిందని అధికారులు చెప్పారు. యూరియా...ఎరువుల కొరత రాకుండా నెలవారీ సరఫరా ప్రణాళికలు అమలు చేసి, అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో ఎరువులు అందుబాటు–లోకి తీసుకువస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కొందరు రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేస్తున్నారని దీని వల్ల ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్ కోసమే కాకుండా.. రబీ సీజన్ నిమిత్తమూ ఇప్పుడే ఎరువులను కొనుగోలు చేస్తున్నట్టు– తాము గుర్తించినట్టు– అధికారులు వివరిస్తున్నారు. రబీ సీజన్లో కూడా ఎరువులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని... రబీ సీజన్ నిమిత్తం 9.22 లక్షల మెట్రిక్ టన్నుల మేర ఎరువులు ఏపీకి కేటాయించారని అధికారులు చెబుతున్నారు. రైతులకు యూరియా సరఫరాలో ఇబ్బంది లేకుండా ఉండేలా అందుబాటు–లో ఉంచామని వెల్లడిస్తున్నారు. యూరియా, ఎరువుల సరఫరా ఎక్కువగా ఉందని అధికారులు వివరించారు. ఇంతే కాకుండా.. రైతులకు మరింత భరోసా కల్పించేలా మార్క్ ఫెడ్ కు ఎరువుల కేటాయింపులను పెంచుతున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు. అందుబాటులో ఉన్న ఎరువుల్లో ఇకపై 70 శాతం ఎరువులను మార్క్ ఫెడ్ కు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఎరువుల సరఫరా విషయంలో నిత్యం ట్రాకింగ్ పెట్టేలా చూడాలని... బ్లాక్ మార్కెట్టుకు తరలించిన వారిపై కేసులు పెట్టాలని.. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

## లిక్కర్ స్కాంలో ఎవరినీ వదిలిపెట్టం.. జగన్ అండ్ కోకు మంత్రి డీబీవీ స్వామి స్ట్రాంగ్ వార్నింగ్

తిరుపతి, ఆగస్టు22, : ఏపీ లిక్కర్ స్కాంలో ఎవరినీ వదిలిపెట్టమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఏపీ లిక్కర్ స్కాంలో రూ.350 కోట్లు అవినీతి జరిగిందని సిట్ అధికారులు తేల్చారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉన్న నారాయణ స్వామిని సిట్ అధికారులు విచారించారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వంలో ఎవరినీ వేధించలేదని, నిందితులను ఎవరినీ విడిచిపెట్టమని హెచ్చరించారు. ఏపీ లిక్కర్ స్కాం సంబంధం ఉన్న వారిని సిట్ అధికారులు విచారిస్తున్నారని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు అధికారం కోసం అడ్డదారులు తొక్కారని



విమర్శించారు. గత జగన్ ప్రభుత్వంలో మంత్రులు చేసిన అవినీతిపై విచారణ జరుగుతోందని.. ఎవరినీ వదిలి పెట్టమని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి.ఇవాళ(శుక్రవారం) తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో రాయలసీమ జిల్లాల సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పాల్గొని మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. తిరుమలలో మత విశ్వాసాలను గౌరవించి సంతకం పెట్టమంటే వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎందుకు పెట్టలేదని నిలదీశారు.

## టీచర్ ఉద్యోగార్థులకు గుడ్ న్యూస్.. మంత్రి లోకేష్ కీలక ప్రకటన

అమరావతి, ఆగస్టు22 : ఇకపై టీచర్ పోస్టుల భర్తీకి ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారాలోకేష్ స్పష్టం చేశారు. ప్రభుత్వ విద్యలో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేశామని ఉద్ఘాటించారు. ఫలితాలు రాబట్టే బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులదేనని దిశానిర్దేశం చేశారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో కీలక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని నొక్కిచెప్పారు. అమరావతిలో ఏడాదిలోగా సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. విద్యాశాఖ ఉన్నతాధికారులతో



మంత్రి లోకేష్ ఇవాళ(శుక్రవారం) ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఏపీ చరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి, విజయవంతంగా నిర్వహించామని వ్యాఖ్యానించారు మంత్రి నారాలోకేష్.అనవసరమైన శిక్షణా కార్యక్రమాలతో ఉపాధ్యాయుల విలువైన సమయాన్ని వృథా చేయొద్దని సూచించారు. సంస్కరణల అంతిమ లక్ష్యం అభ్యసన ఫలితాలేనని తెలిపారు. అసర్ నివేదిక ప్రకారం ఎఫ్ఎ ల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) ప్రోగ్రామ్ అమల్లో జాతీయ స్థాయిలో ఏపీ 14వ స్థానంలో ఉందని ఉద్ఘాటించారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలని... మెరుగైన ర్యాంక్ సాధించేందుకు నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు

## కేజ్రీవాల్ రాజీనామా చేసుంటే ఇప్పుడు బిల్లు వచ్చేదే కాదు

న్యూఢిల్లీ: తీవ్ర నేరాలతో అరెస్టయి 30 రోజులు జైలులో గడిపిన పీఎం, సీఎం, కేంద్రం మంత్రులను తొలగించేందుకు వీలు కల్పించే బిల్లు అవసరాన్ని అమిత్‌షా కేరళలో మనోరమ న్యూస్ కాంక్లేవ్‌లో బలంగా చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన గత 75 ఏళ్ల చరిత్రలో ఇలాంటి బిల్లు రాలేదన్నారు. రాజ్యాంగంలో నైతిక విలువల అవసరాన్ని ఈ బిల్లు చాటిచెబుతోందని తెలిపారు.'ఏ ముఖ్యమంత్రి అయినా జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడపాలని ఈ దేశ ప్రజలు కోరుకుంటారా? అసలు ఇదెలాంటి చర్చ? నాకు అర్థం కావడం లేదు. ఇది నైతికతకు సబంధించిన ప్రశ్న. రాజ్యాంగంలో



ఇంతకుముందు దీనిని ఎందుకు చేర్చలేదని ఇప్పుడు వాళ్లు ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులు అవుతారని రాజ్యాంగకర్తలు ఊహించి ఉండకపోవచ్చు' అని అమిత్‌షా అన్నారు.అవినీతి ఆరోపణలపై జైలుకు వెళ్లిన అరవింద్ కేజ్రీవాల్, ఆయన రాజీనామా చేయడానికి నిరాకరించిన విషయాన్ని అమిత్‌షా ప్రస్తావిస్తూ, ఒక ముఖ్యమంత్రి జైలులో నుంచే ప్రభుత్వాన్ని నడిపారని, అలాంటప్పుడు రాజ్యాంగాన్ని సవరించాలా? వద్దా? అని ప్రశ్నించారు. గతంలో బీజేపీ ప్రభుత్వం కూడా ఢిల్లీలో అధికారంలో ఉందని, అయితే తమకు అలాంటి పరిస్థితి ఎప్పుడూ ఎదురుకాలేదని అన్నారు. అరెస్టు అయిన వెంటనే కేజ్రీవాల్ రాజీనామా చేసుంటే కొత్త బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేదని కాదని అమిత్‌షా స్పష్టం చేశారు.

# సంపాదకీయం

**శనివారం 23-08-2025**

## సీఈసీపై అభిశంసన...

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించడానికి ఆయనపై అభిశంసన తీర్మానం తీసుకువచ్చే అంశాన్ని 'ఇండియా' కూటమి పరిశీలిస్తోంది. ఎన్నికల కమిషనర్‌పై అభిశంసన తీర్మానం తీసుకురావడానికి ప్రతిపక్షాలు సన్నాహాలు ప్రారంభించాయని శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు.ఎన్నికల కమిషన్ 'ఓట్ల చోరీ' చేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆగస్టు 7న ఆరోపించారు.అయితే, రాహుల్ గాంధీ ఆరోపణలు నిరాధారమైనవని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఈనెల 17న జరిగిన విలేఖరుల సమావేశంలో స్పష్టంచేశారు. సీఈసీ మీడియా సమావేశం తర్వాత, సోమవారం ప్రతిపక్ష పార్టీల ఎంపీల సమావేశం జరిగింది.''ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఇతర పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలకు మీడియా సమావేశంలో సీఈసీ సమాధానం ఇవ్వలేదు. బదులుగా, ప్రశ్నలు లేవనెత్తినందుకు ప్రతిపక్షాలను ఆయన ఎగతాళి చేశారు. రాజకీయాల్లో పాల్గొనడం సీఈసీ పనా?" అని వేణుగోపాల్ ప్రశ్నించారు.సీఈసీపై అభిశంసన తీర్మానం తీసుకురావడానికి ప్రతిపక్షాలకు తగినంత సంఖ్యాబలం ఉందని వేణుగోపాల్ అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన చట్ట నిబంధనలను కూడా ఆయన ప్రశ్నించారు.ఇంతకీ, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను ఆ పదవిలో నియమించడం, తొలగించే విధానం ఏంటి?దేశంలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడం ఎలక్షన్ కమిషన్ బాధ్యత. దీని అధికారులను అంటే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్లను భారత రాష్ట్రపతి నియమిస్తారు.దీని కోసం, ముగ్గురు సభ్యుల ఎంపిక కమిటీ సిఫార్సులు చేస్తుంది. ఈ కమిటీలో ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు లేదా లోక్‌సభలో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ నాయకుడు, కేంద్ర మంత్రి మండలి సభ్యుడు ఉంటారు.కేబినెట్ కార్యదర్శి నేతృత్వంలోని సెర్చ్ కమిటీ ఎంపిక కమిటీకి అభ్యర్థుల పేర్లను ప్రతిపాదిస్తుంది.ఎన్నికల కమిషనర్ నియామకం, వారి పదవీకాలం, తొలగింపు ప్రక్రియ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324, 'చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అండ్ అదర్ ఎలక్షన్ కమిషనర్స్(అపాయింట్‌మెంట్స్, కండీషన్స్ ఆఫ్ సర్వీస్ అండ్ టెన్యూర్) యాక్ట్, 2023' నిబంధనల ప్రకారం జరుగుతాయి.ఈ చట్టం ప్రకారం, ఈ పదవులకు ఎంపికైన వారు గతంలో ప్రభుత్వంలో కార్యదర్శి స్థాయి పదవుల్లో పనిచేసి ఉండాలి. ఎన్నికల నిర్వహణలో కూడా అనుభవం ఉండాలి.సదరు అధికారిని ఆరు సంవత్సరాల పదవీకాలం లేదా 65 సంవత్సరాల వయస్సు వరకు (ఏది ముందు అయితే అది) నియమిస్తారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ఇచ్చే సౌకర్యాలు, ప్రయోజనాలను ప్రధాన ఎన్నికల కమిషనర్ పొందుతారు.ఈ ఏడాది ఫిబ్రవరిలో జ్ఞానేష్ కుమార్ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమితులయ్యారు. ఎన్నికల సంఘం సభ్యుల నియామకం కోసం రూపొందించిన కొత్త చట్టం ప్రకారం బాధ్యతలు స్వీకరించిన మొదటి సీఈసీ ఆయనే.2023 చట్టం రాకముందు, ఎన్నికల కమిషనర్ల నియామకం 1991 ఎలక్షన్ కమిషన్ (సర్వీస్ కండీషన్స్ అండ్ కండక్ట్ ఆఫ్ బిజినెస్ ఆఫ్ ఎలక్షన్ కమిషనర్స్)యాక్ట్ ప్రకారం జరిగేది. కానీ ఈ చట్టంలో ఎంపిక ప్రక్రియను నిర్వచించలేదు.ఫలితంగా, ప్రధానమంత్రి, మంత్రి మండలి సలహా మేరకు రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్లను నియమించేవారు.ఎన్నికల కమిషనర్ల సంఖ్యను ఎప్పటికప్పుడు నిర్ణయించే అధికారం రాష్ట్రపతికి ఉండేది. పాత చట్టం ప్రకారం, ఎన్నికల కమిషనర్ల జీతం సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సమానంగా ఉండేది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 324(5) ప్రకారం, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను "సుప్రీంకోర్టు న్యాయమూర్తి మాదిరిగానే, అదే కారణాలతో" పదవి నుంచి తొలగించవచ్చు. 2023 చట్టంలోని సెక్షన్ 11(2) కింద ఇలాంటి నిబంధన ఉంది.ఆర్టికల్ ప్రకారం, "ప్రధాన ఎన్నికల కమిషనర్ సిఫార్సుపై తప్ప మరే ఇతర ఎన్నికల కమిషనర్ లేదా ప్రాంతీయ కమిషనర్‌ను పదవి నుంచి తొలగించకూడదు"రాజకీయ ఒత్తిడి నుంచి ఎన్నికల కమిషన్‌ను రక్షించడానికి, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించే ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా చాలా కష్టతరం చేశారు. 2023లో సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సమీక్షించింది, ఎన్నికల కమిషనర్లను తొలగించే ప్రక్రియను మార్చడానికి రాజ్యాంగ సవరణ అవసరమని పేర్కొంది.సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే విధానాన్ని నిర్దేశించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 (4) ప్రకారం, "దుష్ప్రవర్తన లేదా అసమర్థత నిరూపితమైతే" మాత్రమే స్పష్టమైన వైఫల్యాలు కూడా ఇందులో ఉన్నాయని కాలానుగుణంగా కోర్టులు పేర్కొన్నాయి.ప్రధాన ఎన్నికల కమిషనర్ తొలగింపు ప్రక్రియను ప్రారంభించడానికి, పార్లమెంటు ఉభయ సభల సభ్యులు దుష్ప్రవర్తన లేదా అసమర్థతను స్పష్టంగా ఆరోపించే తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి. ప్రతిపాదన ఆమోదం పొందిన తర్వాత, ఆరోపణల చెల్లుబాటు ను తనిఖీ చేస్తారు. దీని కోసం ఒక కమిటీని ఏర్పాటు చేస్తారు.సీ ఈసీని తన పదవి నుంచి తొలగించడానికి, పార్లమెంటు ఉభయ సభలలో మూడింట రెండు వంతుల మెజారిటీతో తీర్మానాన్ని ఆమోదించాలి. ఆ తర్వాత, తొలగింపు ఉత్తర్వుకు రాష్ట్రపతి తుది ఆమోదం ఇవ్వాలి.ఆగస్టు 7న జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో భారత ఎన్నికల సంఘంపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు.బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి 'ఓట్ల చోరీ'కి పనిచేస్తున్నాయని, 'బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనేది ఓట్లను దొంగిలించే ప్రయత్నం' అని రాహుల్ గాంధీ ఆరోపించారు.హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆశ్చర్యకరమైన ఫలితాలు వచ్చిన తర్వాత ఈ సందేహాలు మరింత బలపడ్డాయని ఆయన చెప్పారు.

# తెలంగాణలో త్వరలో హెలీ టూరిజం

## : పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



కొల్లాపూర్ : తెలంగాణలో హెలీ టూరిజాన్ని అభివృద్ధి త్వరలోనే ప్రారంభించనున్నామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటకులను విశేషంగా ఆకర్షించే విధంగా హెలీ టూరిజం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.రూ. 68.10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సోమశిల వెల్‌నెస్ స్పిరిచ్యువల్ రిట్రీట్, నల్లమల ప్రాజెక్టు అభివృద్ధి పనులకు మంత్రి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అమరగిరిలోరూ. 45.84 కోట్ల వ్యయంతో అమరగిరి ఐలాండ్ వెల్‌నెస్ రిట్రీట్ నిర్మాణ పనులు, రూ. 1.60 కోట్లతో సోమశిల వీఐపీ ఘాట్-బోటింగ్ పాయింట్ కోసం ట్రెంచింగ్ పనులకు భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గగనతలంలో కొద్దిసేపు విహరింపజేసి పర్యాటకులకు అహ్లాదాన్ని, అనుభూతిని కల్పించేందుకు హెలీ టూరిజం నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఈజ్ మై ట్రిప్ సంస్థ సహకారంతో హైదరాబాద్ నుంచి సోమశిల అక్కడి నుంచి శ్రీశైలం మీదుగా హైదరాబాద్‌కు హెలీ టూరిజం నిర్వహణకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల పర్యాటక రంగం కొత్తమలుపు తిరుగుతుందని పేర్కొన్నారు.పర్యాటక ఆతిథ్యానికి తెలంగాణ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వెల్లడించారు. స్వదేశీ, విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు మౌలిక వసతుల కల్పనతో పాటు విస్తృత ప్రచారం నిర్వహిస్తామని మంత్రి వివరించారు. టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధి వల్ల రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.సోమశిల- సిద్దేశ్వరం ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం పూర్తైతే దూరాభారం తగ్గడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరుగుతుందన్నారు. పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యాటక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# సింహం సింగిల్‌గానే వస్తుంది

## మా పోటీ డిఎంకెతోనే

## బిజెపి తమిళనాడుకు చేసిందేమీ లేదు

## మధురై సభలో నటుడు విజయ్ సింహగర్జన

చెన్నై,ఆగస్ట్22: ఒక్కడినే వస్తా.. ఒక్కడినే పోరాడతా.. అడవిలో నక్కలు, తోడేళ్లు, జంతువులు ఎన్నో ఉంటాయి.. కానీ సింహం ఒంటరిగా ఉంటుంది.. ఒంటరిగా పోరాడుతుంది.. ఇది.. నటుడు, తమిళగ వెట్రి కజగం (టీ-వీకే) పార్టీ అధ్యక్షుడు విజయ్ భారీ బహిరంగ సభలో ఉగ్రరూతలూగించిన డైలాగ్. పార్టీ ఏర్పాటు- చేసిన తర్వాత పెట్టిన రెండో మహానాడులో విజయ్ స్పీచ్ కు సభ దద్దరిల్లిపోయింది. వచ్చే ఎన్నికల్లో ఏదో చేసేలా ఉన్నాడు.. అనుకునేలా గురువారం ఏర్పాటు- చేసిన భారీ బహిరంగ సభ సాగింది. తమిళగ వెట్రి కజగం పార్టీ రెండో మహానాడు తమిళనాడు మధురై జిల్లాలో లక్షలాది జనసందోహం నడుమ జరిగింది. ఈ సభకు దాదాపు 4 లక్షల మంది అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ చేసిన స్టేట్ మెంట్స్ తమిళ రాజకీయాల్లో హీట్ పుట్టిస్తున్నాయి. తమకు బీజేపీ, డీఎంకే రెండూ శత్రువులేనని స్పష్టం చేశారు విజయ్. బీజేపీ ఐడియాలజీ పరంగా శత్రువైతే.. డీఎంకే రాజకీయ శత్రువు అని అన్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే వస్తానని.. పొత్తు కోసం ప్రయత్నించే వారికి క్లారిటీ- ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో పోటీ- డీఎంకేతోనేనని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో తను ఏ నియోజకవర్గం నుంచి పోటీ- చేస్తారో ముందే ప్రకటించారు విజయ్. మధురై ఈస్ట్ అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగనున్నట్లు- అనౌన్స్ చేశారు. మధురై జిల్లాలో ఉన్న పది స్థానాల్లో ఎక్కణ్నుంచైనా పోటీ- చేస్తానని.. టీ-వీకే క్యాడర్ మిగతా 234 నియోజకవర్గాల్లో పోటీ- చేయాలని.. టీ-వీకే కు ఓటు- వేస్తే అది తనకు ఓటేసినట్లేనని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు.



డీఎంకే అధ్యక్షులు, సీఎం స్టాలిన్ పై విజయ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమిళనాడు ప్రజలను స్టాలిన్ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో తప్పుడు హామీలు ఇచ్చి మహిళలను, ప్రభుత్వ ఉద్యోగులను, ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. 2026 ఎన్నికల్లో డీఎంకేను గద్దె దించాలని కేడర్ కు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ, బీజేపీలపై విజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమిళనాడు ప్రజల అవసరాలను, కష్టాలను అర్థం చేసుకోవడంలో బీజేపీ విఫలమైందని అన్నారు. మరోవైపు ఏఐఏడీఎంకే పార్టీ ప్రస్తుత నాయకత్వం కారణంగా కేడర్ అసంతృప్తితో ఉందని మండిపడ్డారు. బీజేపీ కనుసన్నల్లో పార్టీని నడుపుతండటంతో కేడర్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఎంజీ రామచంద్రన్ ఏర్పాటు- చేసిన పార్టీ పరిస్థితి ఇలా కావడానికి కారణం ఆ పార్టీ నేతల అసమర్థతేనని విమర్శించారు. టీ-వీకే ప్రాధాన్యతలేంటో చెప్పారు ఆ పార్టీ అధ్యక్షులు విజయ్. మహిళలు, బాలికలు, వృద్ధుల క్షేమమే తమ పార్టీ లక్ష్యమని అన్నారు. యువకులు, రైతులు, కూలీలు, మత్స్యకారులు, వయోవృద్ధులు.. ఇలా అందరి సంక్షేమం కోసం తాము అధికారంలోకి వస్తామని చెప్పారు.

# హైఅలర్ట్.. ఆగస్ట్ 31 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్..!

తెలంగాణలోని ప్రజలకు బిగ్ అలర్ట్.. పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలిచే 'ఆరోగ్య శ్రీ' సేవలు అతి త్వరలో నిలిచిపోనున్నాయి. ఆగస్ట్ 31 అర్ధరాత్రి నుంచి ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్రశ్రీ సేవలు బంద్ కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ఓ ప్రకటన చేసింది. దీంతో ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. మేరకు ంంఔఊం అధ్యక్షుడు వడ్డిరాజు రాకేష్ మాట్లాడుతూ .. బకాయిల చెల్లింపులో జాప్యం, ఆర్థిక భారం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జనవరిలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే రూ.1300-1400 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిల చెల్లింపులు గణనీయంగా పెరగడంతో కొన్ని చిన్న ఆస్పత్రులను మూసివేయాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. గత జనవరిలో ప్రభుత్వం 4-5 నెలల్లో బకాయిలను చెల్లిస్తామని హామీ ఇచ్చిందని.. ఆరు నెలలు గడిచినా అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా 471 ప్రైవేట్ నెట్‌వర్క్ ఆస్పత్రులు ఉన్నాయని.. రూ.1300 నుంచి 1400 కోట్ల బకాయిలు ఉన్నట్టు తెలిపింది. బకాయిలు వెంటనే చెల్లింపులు చేయాలని, ఆరోగ్యశ్రీ ప్యాకేజీలలో సవరణ చేయాలని టీఏఎన్‌హెచ్‌ఏ డిమాండ్ చేస్తోంది. ఆర్థిక భారాన్ని భరించలేక వైద్యులకు జీతాలు కూడా ఇవ్వలేకపోతున్నామని అంటున్నారు. ఆరోగ్యశ్రీతో పాటు జర్నలిస్టులు, ఉద్యోగుల హెల్త్ స్కీమ్స్ కూడా నిలిచిపోనున్నాయని తెలుస్తోంది.ఇప్పటికే చాలాసార్లు హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోలేదని అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. ఇప్పుడు కూడా తక్షణ నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా వైద్య సేవలు కుదేలయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పేదల కోసం అమలు చేస్తున్న అత్యంత ప్రజాదరణ పొందిన పథకం నిలిచిపోతే, పేద రోగుల ప్రాణాలు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడవచ్చని వైద్య వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

GOVERNMENT OF TELANGANA

తెలంగాణ ప్రభుత్వము

అందరికి వైద్యం

రాజీవ్ ఆరోగ్యశ్రీ

# టేకులపల్లిలో రూ.2 కోట్లకు పైగా విలువైన గంజాయి పట్టివేత





టేకులపల్లి, ఆగస్టు 22 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని వెంకట్యాతండా సమీపంలో పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. కేసు వివరాలను ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను శుక్రవారం వెల్లడించారు. గురువారం సాయంత్రం వెంకట్యాతండా సమీపంలో సీసీఎస్, టేకులపల్లి పోలీసులు సంయుక్తంగా వావాన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అటుగా వచ్చిన లారీ చెక్ చేయగా అందులో 424.950 కేజీల గంజాయి లభించింది. దీని విలువ రూ.2 కోట్ల 12 లక్షల 47 వేలుగా తెలిపారు. నిందితులు గంజాయిని కొనుగోలు చేసి ఒడిశా నుంచి భద్రాచలం, పాల్వంచ మీదుగా రాజస్థాన్ తరలిస్తున్నట్లుగా సమాచారం.నిందితుల్లో ప్రభులాల్ గుర్జర్, శివరాజ్ గుర్జర్ పట్టుబడ్డారు. రాంబాబు, నారాయణ గుర్జర్ పరారీలో ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్ఐ రాజేందర్, బోడ్ ఎస్ఐ శ్రీకాంత్, సీసీఎస్ సిబ్బంది, సీఐ రమాకాంత్, ఎస్సీ ప్రవీణ్ పాల్గొన్నారు.

# శ్రీలంక మాజీ అధ్యక్షుడు రాణిల్ విక్రమసింఘే అరెస్టు



కొలంబో: శ్రీలంక మాజీ అధ్యక్షుడు రాణిల్ విక్రమసింఘేని అరెస్టు చేశారు. సీఐడీ ఆయన్ను అదపులోకి తీసుకున్నది. స్థానిక ఛానల్ అదా డెరనా ఈ వార్తను రిపోర్ట్ చేసింది. ఓ కేసులో వాంగ్మూలం ఇచ్చేందుకు సీఐడీ ఆఫీసుకు వెళ్లిన ఆయన్ను అరెస్టు చేశారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో విక్రమ్‌సింఘేను ప్రశ్నిస్తున్నారు.సెప్టెంబర్ 2023లో ఆయన లండన్ పర్యటనకు వెళ్లారు. ఆ అంశానికి సంబంధించిన కేసులో విక్రమసింఘేను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. బ్రిటీష్ యూనివర్సిటీలో విక్రమసింఘే భార్యను సత్కరించే కార్యక్రమం కోసం ఆయన వెళ్లారు.విక్రమసింఘేను కొలంబో ఫోర్ట్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తున్నట్లు అధికారి తెలిపారు. వ్యక్తిగత కారణాల కోసం ప్రభుత్వ నిధులను వాడుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయని ఆ అధికారి చెప్పారు.

# హైదరాబాద్ లో లక్ష మట్టి గణపతుల బొమ్మలు ఫ్రీ..ఫ్రీ: దొరికే లొకేషన్లు ఇవే..

కాలుష్యాన్ని నివారించడంపై భాగంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేక దృష్టి సారించింది. పెరుగుతున్న జనాభా, రవాణా, వ్యర్థాల నిర్వహణ వంటి పట్టణీకరణ సమస్యలతో తలెత్తుతున్న వాయు, జల, భూ కాలుష్యాన్ని తగ్గించడానికి హెచ్‌ఎండీఏ ప్రాధాన్యత ఇస్తోంది.ఈ క్రమంలో పర్యావరణ హిత గణేశుడి విగ్రహాలను ప్రోత్సహిస్తోంది. మట్టి గణపతుల విగ్రహాలను వినియోగించాలంటూ ఎప్పటినుంచో ప్రచారం చేస్తోంది. మట్టి విగ్రహాలను నీటి వనరులలో నిమజ్జనం చేయడం వల్ల జల వనరులకు ఎటువంటి హాని ఉండదని చెబుతోంది హెచ్ ఎండీఏ.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాల వాడకాన్ని తగ్గించడానికి 2017 నుండీ ఊఓఆం ప్రజలకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తోంది. ఈ ఏడాది కూడా ఈ ఆనవాయితీని కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఈ ఏడాది లక్ష మట్టి గణేశుడి విగ్రహాలను అందుబాటులోకి తీసుకొచ్చింది.ప్రజలు, స్వచ్ఛంద సంస్థలకు వీటిని ఉచితంగా పంపిణీ చేయనుంది. హైదరాబాద్‌లో 34 ప్రాంతాలలో ఈ పంపిణీ జరుగుతుంది. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశ్యం. ఈ నెల 24, 25, 26 తేదీల్లో ఈ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనుంది.సైలెంట్ వ్యాలీ- బంజారా హిల్స్, రోడ్ నంబర్ 10 ఐఏఎస్ క్వార్టర్స్- బంజారాహిల్స్, కేబీర్ పార్క్ ఎంట్రన్స్- జూబ్లీహిల్స్, గ్రీన్ ల్యాండ్స్, ప్రెస్ క్లబ్- సోమాజీగూడ, ఎల్లమ్మ దేవాలయం- బల్కంపేట్, పెద్దమ్మ ఆలయం- జూబ్లీహిల్స్, రైతు బజార్- మెహదీపట్నం, శిల్పారామం- హైటెక్ సిటీ, శిల్పారామం- ఉప్పల్.. వంటి ప్రాంతాలు ఈ జాబితాలో ఉన్నాయి.



# పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర

## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్.భూపతి రెడ్డి కలెక్టర్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



నిజామాబాద్, ఆగస్టు 22 : మారుమూల, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర కార్యక్రమాన్ని చేపట్టిందని నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి వెల్లడించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని పాల్ద గ్రామంలో పనుల జాతరలో భాగంగా 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శుక్రవారం కలెక్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే భూపతి రెడ్డి శంకుస్థాపన చేశారు. డిచ్ పల్లి మండలం ముల్లంగి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఒడ్డెన్న అనే రైతుకు మంజూరు చేసిన పశువుల కొట్టం నిర్మాణానికి కలెక్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాల్ద గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయలతో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు, డ్రైనేజీలు, సోక్ పిట్స్, అంగన్వాడి భవనాలు, పశువుల కొట్టాలు, కోళ్ల ఫారాలు, గొర్రెల షెడ్ల వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఒక్క నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోనే 33 అంగన్వాడి భవనాలను ఏకకాలంలో చేపట్టడం జరుగుతోందని వివరించారు. పేదల సంక్షేమం, పల్లెల అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం చేపట్టిన వారికి సకాలంలో బిల్లులు మంజూరు చేస్తున్నామని అన్నారు. బిల్లుల కోసం ఎవరు కూడా మధ్యవర్తులను ఆశ్రయించకూడదని, పైరవీలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం నేరుగా లబ్దిదారుల ఖాతాలలో డబ్బులు జమ



చేస్తోందని అన్నారు. గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా అర్హులకు కేటాయిస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సాధికారత దిశగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నారని, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, సోలార్ విద్యుత్ యూనిట్లు, క్యాంటీన్ లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, మహిళా మార్ట్ లు తదితర వాటిని కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రైతు భరోసా, రైతు బీమా, కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలు, ఎరువులు, విత్తనాల పంపిణీ చేస్తున్నామని అన్నారు. సమాజంలో నిరుపేదలు కూడా గౌరవప్రదమైన జీవనాలు వెళ్ళదీయాలని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని, అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించాలని, తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలువాలని కోరారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఆయా వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక నూతన కార్యక్రమాలు, పథకాలను అమలు చేస్తోందని అన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూభారతి కొత్త చట్టం రూపొందించి విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిందని గుర్తు చేశారు. గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేపడుతూ పరిష్కరించడం జరుగుతోందన్నారు. కొత్తగా రూపొందించిన భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థతో పాటు సాదా బైనామా, పీ.ఓ.టీ భూములకు సంబంధించిన సమస్యలను సైతం పరిష్కరించేలా మార్గదర్శకాలను చేర్చిందని తెలిపారు. హైకోర్టు వెలువరించే ఉత్తర్వులకు అనుగుణంగా ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద ఇల్లు మంజూరైన లబ్దిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నామని తెలిపారు. లబ్దిదారులైన మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల కోసం సెర్ప్, మెప్మాల ద్వారా రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో రూ. 50.95 కోట్ల రుణాలు మంజూరు చేశామని వివరించారు. కాగా, లబ్దిదారులు అనవసర ఆడంబరాలకు పోయి గృహ నిర్మాణం వ్యయాన్ని పెంచుకుని అప్పుల ఊబిలో కూరుకుపోకూడదని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రానున్న వారం పది రోజులలో అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనుల జాతరలో భాగంగా గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనులను విరివిగా చేపడుతూ, గ్రామాల నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పంచాయతీరాజ్ అధికారి శంకర్, స్థానిక అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టులకుజాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలి

## కేంద్ర ప్రభుత్వానికి సీనియర్ జర్నలిస్టుల ఫెడరేషన్ డిమాండ్



హైదరాబాద్దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ జే ఎఫ్ఐ) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కేరళలోని తిరవనంతపురంలో జరిగిన మూడు రోజుల సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాల్లో సీనియర్ జర్నలిస్టుల సమస్యలపై చర్చించిన తర్వాత పలు తీర్మానాలను ఆమోదించారు.ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల సీనియర్ జర్నలిస్టులతో ఏర్పడిన "సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా"(ఎస్ జే ఎఫ్ఐ) తీర్మానాలు చేసి ఆమోదించడం జరిగింది. దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టుల పరిస్థితి దుర్బలంగా,అనిశ్చితంగా ఉందని, చాలా రాష్ట్రాల్లో,జర్నలిజం వృత్తి నుంచి పదవీ విరమణ చేసిన జర్నలిస్టులు వివిధ అనారోగ్యాలు, కుటుంబ ఆర్థిక భారాలు,ఒంటరితనం వంటి అనేక సమస్యల మధ్య తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని సమావేశంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. సరైన ఆదాయం లేకపోవడంతో ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడం సవాలుగా మారిందని, చాలా మంది విషయంలో స్వీయ,జీవిత భాగస్వామి వైద్య ఖర్చులు భరించలేనంత ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఈ తీవ్రమైన పరిస్థితిని చాలా అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని, అందువల్ల సీనియర్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ మొదటి జాతీయ సమావేశం దేశవ్యాప్తంగా అర్హత కలిగిన సీనియర్ జర్నలిస్టులందరినీ కవర్ చేసే జాతీయ పెన్షన్ పథకాన్ని అత్యవసరంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. ప్రస్తుత తరం సీనియర్ జర్నలిస్టులు ఎటువంటి నిర్దిష్ట ఆదాయాన్ని సంపాదించనందున, పెన్షన్ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలని, భారత ప్రభుత్వం ప్రకటనల ద్వారా మీడియా సంస్థలకు భారీగా మద్దతు ఇస్తుందని,ప్రకటన చెల్లింపులో నిర్దిష్ట శాతాన్ని సంక్షేమ పథకానికి కేటాయించవచ్చని సమావేశం సూచించింది. వృత్తి నుండి పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు ప్రతిపాదిత జాతీయ పెన్షన్ పథకాన్ని దోహదపడేలా ప్రభుత్వం జర్నలిస్టు సంఘాలతో సంప్రదింపులు జరపాలని, సీనియర్ జర్నలిస్టులు నిర్ణయించి కోరితే తప్ప, ప్రతిపాదిత జాతీయ పెన్షన్ పథకం వివిధ రాష్ట్రాల్లో ప్రస్తుతం అమలులో ఉన్న పెన్షన్ పథకాలను అమలు చేయకూడదని సమావేశం అభిప్రాయపడింది. జాతీయ పెన్షన్ పథకంపై సంప్రదింపులు ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎస్ జే ఎఫ్ఐ, వివిధ వర్కింగ్ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది.అదేవిధంగా సీనియర్ జర్నలిస్టుల వైద్య ఆరోగ్య సంరక్షణను దృష్టిలో పెట్టుకొని వీరిని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ ఎస్)లో చేర్చాలని సమావేశం డిమాండ్ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు ఇతర విభాగాల వారికి ఇస్తున్న సబ్సిడీ ఆరోగ్య బీమా పథకంలో సీనియర్ జర్నలిస్టులను చేర్చాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.దేశవ్యాప్తంగా సీనియర్ జర్నలిస్టులు చాలా కాలంగా రైళ్లలో పొందుతున్న రాయితీ ప్రయాణ సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వం 2020లో తొలగించిందని, దీని వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, రాయితీ ప్రయాణాన్ని వెంటనే పునరుద్ధరించాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించింది.

# మార్వాడీ గో బ్యాక్..

హైదరాబాద్, ఆగస్టు 22, తెలంగాణలో మార్వాడీ వ్యతిరేక ఆందోళనలు, దానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. మార్వాడీ వ్యాపారుల వల్ల గ్రామీణ తెలంగాణలోని చిరు వ్యాపారులు నష్టపోతున్నారంటూ కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అదే సమయంలో ఈ ఆందోళన వ్యాపార పరిధిని దాటి రాజకీయ, మత పరమైన అంశంగా మారింది.ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణ వ్యాపారులు బంద్ పిలుపునివ్వడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, తరువాత వారు ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారు. కొన్నేళ్లుగా సోషల్ మీడియాలో తెలుగునాట గ్రామీణ ప్రాంతాల్లో మార్వాడీ దుకాణాల పెరుగుదల గురించి చర్చ నడుస్తూ ఉండేది. గత మూడు-నాలుగు వారాలుగా అది తీవ్రమైంది.అదే సమయంలో సికింద్రాబాద్లో జరిగిన ఓ పార్కింగ్ వివాదంలో మార్వాడీ వ్యక్తులు స్థానికులను కొట్టారని పగిడిపల్లి శ్యాంసన్ అనే ఆందోళనకారుడు ఆరోపణలు చేయడం, పిడమర్తి రవి వంటి ఒకప్పటి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు ఈ అంశంపై ప్రసంగాలు ఇవ్వడం, వీటికి సంబంధించిన వార్తలను సోషల్ మీడియా వేదికగా కొందరు షేర్ చేయడం.. మార్వాడీలను ఘాటుగా విమర్శిస్తూ గోరేటి రమేశ్ అని వ్యక్తి పాట విడుదల చేయడం.. ఇవన్నీ ఈ చర్చను పెంచాయి.ఆమనగల్లు వ్యాపారుల బంద్ ప్రకటనతో ఇది తారస్థాయికి చేరింది. కాంగ్రెస్, బీజేపీలూ దీనిపై స్పందించాయి. ఆ క్రమంలో అంతే దీటుగా ఈ ఆందోళనలకు వ్యతిరేకంగా, మార్వాడీలకు మద్దతుగా హిందుత్వవాదులు మాట్లాడడం ప్రారంభమైందిహిందుత్వ రాజకీయాలను వ్యతిరేకించే కొందరు మార్వాడీ వ్యతిరేక ఆందోళనలకు మద్దతిస్తున్నారు."స్టాకిస్ట్, డీలర్, రీటెయిలర్.. అన్నీ మార్వాడీలే అయ్యారు. స్థానిక వ్యాపారులు వారితో కష్టంలో, తెలివిలో పోటీ పడగలరు కానీ మోసంలో పడలేరు. సొంత ఊరి కస్టమర్లను మార్వాడీల్లాగా మోసం చేయలేరు. వారి వల్ల ఆర్థిక వ్యవస్థలే దెబ్బతింటున్నాయి'' అంటూ మార్వాడీలపై తీవ్రమైన ఆరోపణలు చేశారు ఆమనగల్లు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య.ఆమనగల్లు వ్యాపారుల సంఘం చేసిన ఆరోపణలను

## ఉద్యమం దారిటు...

స్వతంత్రంగా పరిశీలించలేదు.ఆ ఆరోపణలను మార్వాడీ సంఘాల వారు ఖండించారు.దుకాణాల అద్దెల ధరలు కావాలనే బాగా ఎక్కువ చెల్లిస్తున్నారు. దీంతో చిన్న వ్యాపారులకు దుకాణాలు దొరక్క నష్టపోతున్నారు. స్థానిక వ్యాపారులపై కిరాయి, అద్దెల భారం పెరిగిపోతోంది.వెయ్యి జనాభా ఉండే పల్లెల్లో నాలుగైదు చిన్న చిన్న దుకాణాలు ఉండేచోట, వీరు భారీ హంగులతో షాపులు పెడుతున్నారు. అక్కడ మొదట్లో చవకగా వస్తువులు అమ్మి, ఇతరవ్యాపారులను దెబ్బతీస్తున్నారు. సప్లై చైన్ మొత్తం వారి వర్గమే ఉండడం వల్ల వారికి వస్తువులు తక్కువకు దొరుకుతాయి. బ్రాండెడ్ లాగానే కనిపించే నకిలీ వస్తువులూ వారు అమ్ముతారు.భారీ ఆర్థిక వనరులతో వ్యాపారాలు ప్రారంభిస్తారు. తక్కువ వనరులతో ప్రారంభించిన చిన్నవ్యాపారులు ఆ పోటీ తట్టుకోలేరు. పద్మశాలీ, కోమటి వారి షాపులు మూతపడుతున్నాయి.అక్కడి పనిచేయడానికి స్థానికులను పెట్టుకోరు. ఫ్యాన్సీ, చెప్పులు, స్టీల్.. ఇలా అన్నిట్లో వారే వస్తున్నారు.కర్ణాటక ఉడుపి హోటెళు ల్నాయి. ఇక్కడ తమిళనాడు వారు ముగ్గురు వ్యాపారం చేస్తున్నారు. వారెవరితోనూ మాకు సమస్య లేదు.అమంగల్ పట్టణ పరిధిలో 230 షాపులు స్థానికులు నిర్వహిస్తుంటే, 12 మార్వాడీలు నిర్వహిస్తున్నారు. కానీ ఆమనగల్లు చుట్టుపక్కల తలకొండపల్లిలో ఆరు షాపులు, చిన్న గ్రామం గట్టి పిలకల్లో 4 షాపులు, సంద్రగనంలో 3 షాపులు, పడకల్లో 3 షాపులు, కేశంపేటలో 8 షాపులు మార్వాడీలు పెట్టారు. ఇవన్నీ 20 కి.మీ. పరిధిలోనే.ఈ ఆరోపణలతోనే తాము బంద్కు పిలుపునిచ్చామని ఆమనగల్లు వ్యాపారుల సంఘం తెలిపింది. కానీ అనూహ్యంగా రాష్ట్రవ్యాప్త మద్దతు రావడంతో వారు వెనక్కు తగ్గారు."మాకు ఎక్కడెక్కడి నుంచో అన్ని రంగాల వారూ ఫోన్లు చేసి మద్దతిచ్చారు. మీరు తగ్గొద్దు, మేం వచ్చి మద్దతిస్తాం అన్నారు. దీంతో ఇది రాజకీయ రంగు పులుముకుంది. నిజంగా అంతమంది ఆమనగల్లు వచ్చిన తరువాత ఏదైనా జరగకూడని ఘటన జరిగితే మా వ్యాపారులే నష్టపోతారు. అందుకే ప్రస్తుతానికి బంద్ వాయిదా వేశాం. కానీ మార్వాడీ వ్యాపారులపై మా పోరాటం కొనసాగుతుంది. ఇది హిందువులకు వ్యతిరేకం కాదు'' అన్నారు తిరుపతయ్య. మార్వాడీ వ్యతిరేక ఆందోళనకారులు వెలిబుచ్చిన అభిప్రాయాల్లో ఒక విషయం ఉమ్మడిగా కనిపించింది. అది మార్వాడీలు పెద్ద నగరాలు, హోల్ సేల్ వ్యాపారాలు చేయడం కన్నా, చిన్న చిన్న పల్లెల్లో, రీటెయిల్ దుకాణాలు నడపడంపై చాలా మందికి అసంతృప్తి ఉందని తెలుస్తోంది.'హోల్సేల్ వ్యాపారాలు చేయవద్దనడం లేదు. కానీ రీటెయిల్ వ్యాపారాలు స్థానికులకు వదిలేయాలి. పల్లెటూరొచ్చి అక్కడ కూడా మేమే హిందీ మాట్లాడాలంటే ఎలా?'' అంటూ ప్రశ్నించారు పిడమర్తి రవి.''వీరి వల్ల తెలంగాణలో ఉత్పత్తి కులాలు దెబ్బతింటున్నాయి. వారు నాసిరకం సరకు అమ్ముతున్నారు. తెలంగాణలో స్వర్ణకారుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి.

# ఇంజనీరింగ్ కాలేజీల క్వాలిటీ ఆధారంగానే ఫీజులు...

హైదరాబాద్, ఆగస్టు 22 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు పాత ఫీజులే బీ టెక్ కాలేజీల్లో అమలులో ఉంటాయని కౌన్సెలింగ్ నిర్వహించారు. చాలా మంది విద్యార్థులు కూడా ఆయా కాలేజీల్లో జాయిన్ అయ్యారు. దీంతో గత సంవత్సరం ఎలాంటి ఫీజులు వసూలు చేశారో.. ప్రస్తుతం కూడా అవే ఫీజులు వసూలు చేశారు. ఆ ఫీజులకే విద్యార్థులు అడ్మిషన్లు కూడా తీసుకున్నారు. అయితే ఎప్పటి నుంచో ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు ఫీజులు పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా.. వీటిపై స్పందించిన రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం ఇంజనీరింగ్, ఇతర వృత్తి విద్యా కళాశాలల్లో ఫీజుల పెంపుపై ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఫీజుల పెరుగుదల కేవలం యాజమాన్యాల డిమాండ్ ఆధారంగా కాకుండా.. ఆయా కళాశాలల్లో అందుబాటులో ఉన్న విద్య నాణ్యత, ప్రమాణాలను బట్టి మాత్రమే నిర్ణయించబడుతుందని పేర్కొంది. దీనికి సంబంధించి ప్రభుత్వం కొత్త నిబంధనలను జారీ చేసింది. ఇప్పటికే ప్రవేశాలు, తరగతులు ప్రారంభమైన నేపథ్యంలో ఈ కొత్త విధానం ప్రాధాన్యతను సంతరించుకుంది. విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతోనే ఈ మార్పులు తీసుకొచ్చినట్లు ప్రభుత్వం పేర్కొంది.కొత్త ఉత్తర్వుల ప్రకారం, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజులను నిర్ణయించే ముందు అనేక అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది. విద్యార్థుల హాజరుశాతం, ఫేషియల్ రికగ్నిషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు, పరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సహించడం వంటివి ఇందులో ఉన్నాయి. అలాగే.. కళాశాలలు ఇస్తున్న విద్య నాణ్యత, విద్యార్థులకు లభించే ప్లేస్మెంట్ అవకాశాలు, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకింగ్లు, ప్రభుత్వ నిబంధనల అమలును కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని.. ఒక సమగ్రమైన నివేదిక ఆధారంగానే ఫీజుల పెంపుపై నిర్ణయం ఉంటుంది.ఈ విధానం వల్ల నాణ్యమైన విద్యను అందించే కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేయడానికి అవకాశం లభిస్తుంది. అదే సమయంలో.. తక్కువ ప్రమాణాలతో నడుస్తున్న కళాశాలలకు ఫీజుల పెంపు ఆశించినంతగా ఉండకపోవచ్చు. ఇది ఇంజనీరింగ్ విద్యలో ప్రమాణాలను పెంచుతుందని ప్రభుత్వం భావిస్తోంది. విద్యార్థులు ఇకపై కేవలం ఫీజుల ఆధారంగా కాకుండా.. కళాశాల నాణ్యతను బట్టి ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ మార్పుల వల్ల తెలంగాణలో ఇంజనీరింగ్ విద్య మరింత పారదర్శకంగా, జవాబుదారీగా మారుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు కళాశాలల ఎంపికలో ఈ కొత్త నిబంధనలను దృష్టిలో ఉంచుకోవాల్సి ఉంటుంది.ఏటా లక్షల్లో విద్యార్థులు బీటెక్ పూర్తి చేసుకొని బయటకు వస్తున్నారు. క్యాంపస్ ప్లేస్ మెంట్స్ అనేవి కొంత మందికి మాత్రమే వస్తున్నాయి. రాని వాళ్లు బయట మార్కెట్లో ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నారు. చదివిన చదువుకు సంబంధం లేకుండా ఉద్యోగాలు చేసే వారు ఇప్పటికే చాలా మంది ఉండగా.. కొత్తగా వచ్చే వారితో ఆ సంఖ్య పెరుగుతోంది. దీనికి గల కారణం విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, నాణ్యమైన విద్య లేకపోవడమే. దీనిలో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా విద్యార్థులకు మంచి ఎడ్యుకేషన్ లభిస్తుందనేది ప్రభుత్వ భావన.

# ఆందోళనకు సిద్ధమవుతున్న ఉద్యోగ సంఘాలు

హైదరాబాద్, ఆగస్టు 22,పదవీ విరమణ జరిగి రెండేళ్లయినా రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా రావడం లేదు. పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదు.. చివరికి హెల్త్ స్కీమ్ కూడా సక్రమంగా అమలు చేయడం లేదంటున్నారు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు. తమవి గొంతెమ్మ కోరికలేం కాదంటున్నారు. హామీల అమలుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతోనే జంగ్ సైరన్ మోగించారు ప్రభుత్వ ఉద్యోగులు.తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఉద్యమ బాట పట్టాయి. హామీల అమలు కోసం కార్యాచరణ ప్రకటించాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించలేదని సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్కు మద్దతిచ్చామని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కూడా తమ సమస్యలకు పరిష్కారం లభించడం లేదని ఉద్యోగులు వాపోయారు. పదవీ విరమణ చేసిన వారికి సర్దుబాటు బిల్లులు ఇవ్వకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పెన్షనర్లు . హెల్త్ స్కీమ్ కూడా సక్రమంగా అమలు కావడం లేదంటూ ఉద్యోగులు ఫైర్ అయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీలు వేస్తామని చెప్పి టైమ్ పాస్ చేస్తోందని మండిపడ్డారు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నేతలు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేయక తప్పని పరిస్థితి ఏర్పడిందంటున్నారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్లో పాత పెన్షన్ సాధన సదస్సు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రలు చేపడతామని తెలిపారు. అక్టోబర్ 12న చలో హైదరాబాద్ నిర్వహిస్తామని ఉద్యోగుల జేఏసీ ప్రకటించింది. పెండింగ్లో ఉన్న 5 డీఏలు చెల్లించాలని, నెలకు 700 కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ అమలు, పీఆర్సీ అమలు, జీఓ 317 బాధితులకు న్యాయం చేయడంతో పాటు గ్రామ ఉద్యోగుల వేతన సమస్య పరిష్కరించాలంటూ తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ జంగ్ సైరన్ మోగించింది.ఇటు ఏపీ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించింది. 12వ వేతన సంఘం (పీఆర్సీ) కమిషన్ చైర్మన్ను వెంటనే నియమించాలని, మధ్యంతర భృతి (ఐఆర్) తక్షణమే ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న 3 డీఏల్లో 2 వెంటనే ఇవ్వాలని పలు ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వానికి విన్నవించారు. అదేవిధంగా 11వ పీఆర్సీ, డీఏ బకాయిలను కూడా చెల్లించాలని కోరారు. ఏ ఉద్యోగికి ఎంత బకాయి ఉందో పే-స్లిప్పుల్లో పేర్కొనాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఆర్థికేతర, ఆర్థిక సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు.

# అరుణ చుట్టూ రాజకీయం

నెల్లూరు, ఆగస్టు 22, వైసీపీలో వైభోగం అనుభవించింది, కూటమి వచ్చాక పాత పరిచయాలతో రెచ్చిపోయింది. చివరకు జైలుకెళ్లింది. సింపుల్ గా ఇదీ అరుణ స్టోరీ. ఆమె జైలుకెళ్లడంపై రెండు పార్టీల నేతలు తీవ్ర వాదోపవాదాలు చేసుకుంటున్నారు. ఆమె వైసీపీ అంటే కాదు, టీడీపీ అంటున్నారు. మీ పార్టీ ఆమెను పెంచి పోషించిందంటే, మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆమె ఆటలు సాగాయంటూ ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారు. ఆమెకు సహకరించిన నేతలు మాత్రం తేలుకుట్టిన దొంగల్లా సైలెంట్ అయ్యారు. నిడిగుంట అరుణ సోషల్ మీడియా అకౌంట్లు చూస్తే మాత్రం ఆమె ఏ పార్టీనో, ఏ పార్టీకి మద్దతిస్తారో, ఏయే అధికారులతో ఫొటోలు దిగారనేది స్పష్టంగా తెలిసిపోతుంది. వైసీపీ హయాంలో వైభోగం.. నిడిగుంట అరుణ అలియాశ్ దిశ అరుణ.. వైసీపీ హయాంలో ఆమె తనను తాను దిశ వెల్ఫేర్ ప్రొటెక్షన్ ఫోర్స్ అధ్యక్షురాలిగా చెప్పుకునేది. అందుకే ఆమె దిశ అరుణ అయ్యారు. దిశ అరుణగా రాజకీయ నాయకులతో కలసి మెలసి తిరిగేది, వారి బర్త్ డే వేడుకలకు హాజరై కేక్ తినిపించేది. ఆ వీడియోలు, ఫొటోలన్నీ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. వైసీపీ ఆఫీస్ లో ఆమె పెట్టిన ప్రెస్ మీట్ వీడియోలు కూడా ఇప్పుడు వైరల్ గా మారాయి. వైసీపీ పార్టీ నేతగా అరుణ ప్రచారం చేసుకున్నారని, ఆ పార్టీ నేతలు కూడా ఆమెకు సహకరించారని టీడీపీ వెటకారం చేస్తోంది. అయితే ఇక్కడ వైసీపీకి తప్పించుకునే అవకాశం కూడా లేదు. ఫొటోలు, వీడియోలు, అన్నీ పగడ్బందీగా ఉండటంతో సోషల్ మీడియా దెబ్బకి వైసీపీ తేలు కుట్టిన దొంగలా మారింది. టీడీపీ సంగతేంటి..? వైసీపీ హయాంలో ఆమె తప్పులు చేసింది సరే, మరి కూటమి వచ్చాక అయినా ఆ తప్పులకు లెక్కలు చెప్పాలి కదా. కానీ ఇప్పుడు కూడా అదే జరిగింది. వాస్తవానికి అరుణ ప్రియుడు శ్రీకాంత్ పెరోల్ పై విడుదల కావడం మరింత సంచలనంగా మారింది. మీడియా హడావిడి వల్ల అసలు విషయం బయటకు పొక్కడంతో ప్రభుత్వం నష్టనివారణ చర్యలు తీసుకుంది. శ్రీకాంత్ పెరోల్ రద్దయింది, బెదిరింపుల కేసులో అరుణ అరెస్టై జైలుకెళ్లింది. అయితే ఈ పెరోల్ కోసం టీడీపీ ఎమ్మెల్యేలు కొందరు కృషి చేశారనే ఆరోపణలు పార్టీని ఇబ్బంది పెట్టాయి. తనకే సంబంధం లేదని, తన నియోజకవర్గానికి చెందిన వారు వస్తే పెరోల్ కోసం సిఫారసు చేశానని, అయినా తన లేఖ వల్ల పెరోల్ రాలేదంటూ గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ప్రెస్ మీట్ పెట్టి మరీ వివరణ ఇచ్చారు. మరికొందరు నేతల పేర్లు వినపడుతున్నా వారు బయటకు రావడానికి జంకుతున్నారు. అంతా ఆ ఫోన్లలోనే.. అరెస్ట్ సమయంలో నిడిగుండ అరుణ నుంచి పోలీసులు రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్లలో అసలు వ్యవహారం అంతా ఉందని తెలుస్తోంది. పోలీస్ అధికారుల వ్యవహారాలు కూడా అందులో ఉన్నాయట. అదే సమయంలో రాజకీయ నాయకులతో ఆమె దిగిన ఫొటోలు, ఆడియో కాల్స్ రికార్డింగ్ లు కూడా ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఇందులో నిజం ఎంతున్నా.. అందులోనీ సమాచారం అంతా బయటకు వస్తుందని ఆశించలేం. ఈ విషయంలో తలాపాపం తిలా పిడికెడు అన్నట్టుగా ఉంది వ్యవహారం. ఆమె బాధితులు అన్ని పార్టీల్లోనూ, చివరకు ప్రభుత్వ విభాగాల్లో కూడా ఉండటం విశేషం. సో అందరూ దొంగలే కాబట్టి, అందరూ సైలెంట్ గానే ఉన్నారు. ఈ వ్యవహారంలో ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం మినహా ఇంకో అడుగు ముందుకు వేయడం లేదు.

# పాపం...కమ్మ నేతలు

విజయవాడ, ఆగస్టు 22, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తుంది. అయితే ప్రస్తుత మంత్రి వర్గంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసంతృప్తిగా ఉన్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో మంత్రులపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో కొందరు నేతలు విస్తరణపై ఆశలు పెట్టుకున్నారు. సీనియర్ నేతలతో పాటు గుంటూరు, కృష్ణా జిల్లాకు చెందిన కమ్మ సామాజికవర్గం నేతలు కూడా తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈ రెండు జిల్లాలకు చెందిన కమ్మ సామాజికవర్గానికి చెందిన నేతలకు కేబినెట్ లో ఐదేళ్లు అవకాశం దక్కే ఛాన్స్ లేదంటున్నారు. కమ్మ సామాజికవర్గానికి చెందిన వారు కావడమే మంత్రి వపదవి దక్కకపోవడానికి ప్రధాన కారణంగా చెప్పాలి.. ఇప్పటికే చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఐదు గురు కమ్మ సామజికవర్గం నేతలు ఉండటమే అందుకు కారణం. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు మంత్రులుగా నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్ లు కేబినెట్ లో ఉన్నారు. ఇందులో నలుగురు టీడీపీకి చెందిన వారు కాగా, ఒక్కరు జనసేనకు చెందిన వారు.ఇప్పుడు మంత్రి వర్గ విస్తరణ జరిగినా చంద్రబాబును తప్పిస్తే మిగిలిన నలుగురిని కేబినెట్ నుంచి తప్పించే అవకాశాలు లేవనే చెప్పాలి. ఎందుకంటే వీరు యాక్టివ్ గా ఉండటంతో పాటు ప్రాంతాల వారీగా పట్టున్న నేతలు. రాయలసీమలో పయ్యావుల కేశవ్, గుంటూరు జిల్లాలో నాదెండ్ల మనోహర్, నారా లోకేశ్, ప్రకాశం జిల్లా నుంచి గొట్టిపాటి రవికుమార్ లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నలుగురిని తప్పించే అవకాశం లేకపోవడంతో గుంటూరు జిల్లా కమ్మ సామాజికవర్గం ఎమ్మెల్యేలు ఇక మంత్రి పదవిపై ఆశ వదులకోవాల్సిందే. గుంటూరు జిల్లాలో సీనియర్ నేతలు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, ప్రత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లాంటి వాళ్లున్నారు. గుంటూరు జిల్లాలో ఇప్పటికే నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్ ఉండటంతో మరొకరికి మంత్రి పదవి దక్కే అవకాశం లేదు. అందుకే వీరిలో కొందరికి మాత్రం ఏదో ఒక కేబినెట్ ర్యాంక్ పదవి దక్కే అవకాశాలున్నాయంటున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన కమ్మ సామాజికవర్గం ఎమ్మెల్యేలు మాత్రం ఈ దఫా కేబినెట్ లో చోటు దక్కడం కష్టంగానే ఉంది. ఇక కృష్ణా జిల్లాలో కమ్మ సామాజికవర్గం నేతలున్నప్పటికీ వారిలో పెద్దగా సీనియర్లు లేకపోవడం కొంత కలసి వచ్చే అంశమే. గుడివాడ, గన్నవరం ఎమ్మెల్యేలు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారే. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఒకరకంగా సీనియర్ అనే చెప్పుకోవాలి. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక బీజేపీ నుంచి కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, సుజనా చౌదరి కూడా ఆ సామాజికవర్గమే అయినా బీజేపీ కేంద్ర నాయకత్వం విస్తరణలో వీరిద్దరికీ చోటు కల్పిస్తుందని చెప్పలేని పరిస్థితి. ఇందులో కామినేని సీనియర్. సుజనా చౌదరి తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. కృష్ణా జిల్లాలో బీసీ వర్గానికి చెందిన కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి కూడా ఉండటంతో కూటమిలోని కమ్మ సామాజికవర్గం నేతలకు కేబినెట్ లో చోటు దక్కే ఛాన్స్ లేదు.

# షర్మిళకు దారేదీ...



కడప, ఆగస్టు 22, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల పునరాలోచనలో పడ్డారా? కాంగ్రెస్ లో కొనసాగితే ఇక రాజకీయ భవిష్యత్ ఉండదని ఆమె ఒక క్లారిటీకి వచ్చినట్లు తెలిసింది. అందుకే అప్పుడప్పుడు అలా వచ్చి ఇలా వెళుతున్నారంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎటు చూసినా కాంగ్రెస్ పార్టీకి రాజకీయ భవిష్యత్ లేదు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ కు దాదాపుగా నూకలు చెల్లినట్లే. అసలు ఓటు బ్యాంకు కూడా లేదు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు మొత్తం వైసీపీ అధినేత జగన్ కొల్లగొట్టుకుని వెళ్లిపోయారు. ఆ ఓటు బ్యాంకును తిరిగి సాధించడం మాత్రం జరిగే పని కాదు. ఒకవైపు అనాలోచితంగా రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్ ను క్షమించకూడదని ప్రజల్లో బలంగా సెంటిమెంట్ నాటుకుపోయింది. అదే సమయంలో జగన్ పార్టీకి దాదాపు పదేళ్ల నుంచి అలవాటుపడిపోయిన ఓటు బ్యాంకు తిరిగి కాంగ్రెస్ వైపునకు చూసే ఛాన్స్ లేదు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన చేసిన తర్వాత ఎన్ని మార్పులు చేసినా ఫలితం లేకుండా పోయింది. చివరకు వైఎస్ కుమార్తె అయిన షర్మిలను తెచ్చిపెడితే కనీసం కొన్ని సీట్లు అయినా రకపోతాయా? అని భావించి ఆమెకు పీసీసీ చీఫ్ పదవి ఇచ్చింది. అయితే గత ఎన్నికల్లో సేమ్ సీన్ రిపీట్ అయింది. షర్మిల కూడా పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఇక పార్టీ కేంద్ర నాయకత్వానికి కూడా ఆంధ్రప్రదేశ్ పై ఆశలు వదిలేసుకుంది. అందుకే పెద్దగా ఏపీ పాలిటిక్స్ ను పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదని అంటున్నారు.ఎమ్మెల్యేలకు, కొందరు మంత్రులకు వార్నింగ్ కాంగ్రెస నాయకులు కూడా... రాహుల్ గాంధీ ఓటు చోరీ అంటూ దేశమంతా అన్ని రాష్ట్రాల పేర్లు ప్రస్తావిస్తున్నప్పటికీ ఏపీ పేరును ఎత్తకపోవడం ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు. మరొకవైపు వైఎస్ షర్మిల నాయకత్వంపై కూడా చాలా మంది నేతలలో ఉన్న అపోహలు తొలిగిపోయాయంటున్నారు. షర్మిల తన పదవిని అడ్డం పెట్టుకుని కేవలం తన సోదరుడు జగన్ పై విమర్శలు చేయడానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని, వ్యక్తిగత విభేదాలకే పెద్దపీట వేస్తున్నారని అంటున్నారు. అందుకే పార్టీలో సీనియర్ నేతలు హర్షకుమార్, చింతామోహన్ వంటి నేతలు కూటమి ప్రభుత్వంపై గళం విప్పాల్సి వస్తుందంటున్నారు. ఈ సమయంలో వైఎస్ షర్మిల వేరే దారి వెతుక్కోవాల్సిందేనా? అన్న అభిప్రాయం ఆమె అనుచరుల నుంచి వినిపిస్తుంది. కాంగ్రెస్ లో ఎన్నాళున్నా ఇంతే పరిస్థితి అని వారు షర్మిలకు నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. మరి వైఎస్ షర్మిల ఏం నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# వార్నింగ్ లతో దారికొచ్చేనా

విజయవాడ, ఆగస్టు 22ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కసి మీద ఉన్నారు. పార్టీ నేతల మధ్య విభేదాలను తొలగించేందుకు ఆయన నేరుగా రంగంలోకి దిగుతున్నారు. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో నేతల మధ్య తగాదాలను పరిష్కరించాలన్న భావనలో ఉన్నారు. నేతల మధ్య తలెత్తుతున్న విభేదాలు చివరకు పార్టీ ఉనికికే ప్రశ్నార్థకంగా మారనున్నాయి. క్యాడర్ కూడా రెండుగా విడిపోవడం వల్ల ప్రత్యర్థులు లాభపడతారు. ఆ అవకాశం ఇవ్వకూడదన్న విషయం చంద్రబాబుకు తెలియంది కాదు. అందుకే ఎక్కడ ఏ చిన్న వివాదం తలెత్తినా ఆయన నేరుగా ఎంట్రీ ఇచ్చి విభేదాలను పరిష్కరించేందుకు సిద్ధమవుతున్నారు. నివేదికలు కోరుతున్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో... అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అక్కడ ప్రభాకర్ చౌదరికి, ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కు మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి. సీటు దక్కకపోయినా తాను దగ్గుబాటి ప్రసాద్ విజయం కోసం పనిచేసినా గెలిచిన తర్వాత తన అనుచరులను అణగదొక్కుతున్నారన్న అభిప్రాయం ప్రభాక్ చౌదరిలో ఉంది. అదేసమయంలో ఆయన జూనియర్ ఎన్టీఆర్ సినిమాపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారి పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. రాష్ట్రంలోని జూనియర్ ఎన్టీఆర్ అభిమానులంతా ఏకమై అనంతపురం ఎమ్మెల్యే నివాసం ఎదుట ఆందోళనకు దిగారు. దీని వెనక ప్రభాకర్ చౌదరి ఉన్నారంటూ దగ్గుబాటి ప్రసాద్ ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే ఇద్దరినీ పిలిచి చంద్రబాబు నాయుడు క్లాస్ పీకినట్లు తెలిసింది. ...ఎమ్మెల్యేలకు, కొందరు మంత్రులకు వార్నింగ్ కూన రవికుమార్ విషయంలోనూ... ఇక శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కూడా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. ఆయనకు అక్కడ మంత్రి అచ్చెన్నాయుడుకు మధ్య పొసగడం లేదు. అదే సమయంలో తాజాగా ఒక ప్రిన్సిపల్ బదిలీ వివాదంలో కూన రవికుమార్ చిక్కుకున్నారు. ప్రిన్సిపల్ ఆత్మహత్యాయత్నం చేయడంతో అది పార్టీకి ఇబ్బందికరంగా మారింది. కూన రవికుమార్ కొంత దూకుడుగా ఉంటారు. ఇసుక దందాలు, కేజీబీవీ ప్రిన్సిపల్ సౌమ్య వివాదంతో ఆయన పార్టీని ఇబ్బందుల పాటు చేస్తున్నారు. మంత్రి పదవి ఆశించిన కూన రవికుమార్ కు కనీసం కేబినెట్ ర్యాంక్ పదవి దక్కకపోవడంతో ఆయన అసహనంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో కూన రవికుమార్ నుంచి కూడా చంద్రబాబు నివేదికను కోరినట్లు తెలిసింది. దీనిపై త్వరలో కూనను పిలిచి చంద్రబాబు మాట్లాడతారని తెలిసింది.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి వర్గ సమావేశంలో మంత్రుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫైళ్లను పరిశీలించి దానిపై సంతకం చేయాలని అన్నారు. అధికారులు మాటగా కాకుండా లోతుగా అధ్యయనం చేయాలని, ఫైలు పూర్వాపరాలను కూడా తెలుసుకుని క్లియర్ చేయడం మంచిదని సూచించినట్లు తెలిసింది. అలాగే తమకు ఇన్ ఛార్జి పదవి అప్పగించిన జిల్లాల్లో ఎమ్మెల్యేల పనితీరును కూడా గమనించాలని ఆయన కోరినట్లు తెలిసింది. కొందరు ఎమ్మెల్యేల వ్యవహార శైలి పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా తయారైందని, వారిని కంట్రోల్ చేసే బాధ్యత మంత్రులు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. ప్రధానంగా ఎమ్మెల్యేలు తీరు మార్చుకోకుంటే తానే స్వయంగా జోక్యం చేసుకోక తప్పదని హెచ్చరించినట్లు తెలిసింది. తప్పు చేసిన వారు ఎవరైనా వదిలేది లేదని, వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎమ్మెల్యేలు తమ పనితీరును మెరుగుపర్చుకోవాలని, జనంలో ఉండాలని, అంతే తప్ప నిత్యం వివాదాల్లో కాదన్న విషయం గుర్తుంచుకోవాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్న విపక్షాలు జనంలోకి తీసుకెళ్లి పార్టీతో ప్రభుత్వం కూడా అభాసుపాలు జేసేలా వ్యవహరిస్తారని చంద్రబాబు అన్నారు. అలాగే మహిళల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని, ప్రభుత్వ సిబ్బంది, అధికారుల పట్ల మర్యాదపూర్వకంగానే వ్యవహరించాలని, ఏదైనా తప్పు జరిగితే అది ఎత్తి చూపే అవకాశం వేరే మార్గాల ద్వారా ఉంటుందని ఆయన అభిప్రాయపడినట్లు తెలిసింది. సోషల్ మీడియా ప్రజల్లోకి విస్తృతంగా వెళుతున్న ఈ సమయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా నష్టం వాటిల్లేది వ్యక్తిగతంగా మాత్రమే కాదని, కూటమి ప్రభుత్వానికి అని గుర్తుంచుకోవాలని చంద్రబాబు సీరియస్ గా వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. రోడ్డు మీదకువచ్చి దాడులు చేసే సంస్కృతి ఏంటని ఆయన అభిప్రాయపడినట్లు సమాచారం. ఎమ్మెల్యేలు తమ పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని,పార్టీ పరంగా కాకుండా భవిష్యత్ లో వారికి రాజకీయం చేసేందుకు కూడా అవకాశం ఉండదని ఒకింత గట్టిగానే చంద్రబాబు నాయుడు హెచ్చరించినట్లు చెబుతున్నారు. మొత్తం మీద మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు లైన్ దాటుతున్న ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం

# జిల్లాల పర్యటనకు జనసేనాని

విశాఖపట్టణం, ఆగస్టు 22, జనసేన పార్టీ ఈ నెల 30వ తేదీన విశాఖపట్నంలో పార్టీ కార్యకర్తల సమావేశం పెడుతుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సమావేశానికి హాజరవుతారు. అయితే విశాఖపట్నం నుంచి ఇక కార్యకర్తల్లో జోష్ నింపేందుకు పవన్ కల్యాణ్ సిద్ధమయినట్లు కనిపిస్తుంది. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాలతో పాటు కూటమిపైన తన పట్టు నిలుపుకునే ప్రయత్నంలో భాగంగానే ఆయన వరసగా కార్యకర్తల సమావేశాలు పెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తయిన తర్వాత సరైన పదవులు రాకపోవడంతో పాటు, కూటమిలోని ఇతర పార్టీల నేతల నుంచి సహకారం అందడం లేదని కార్యకర్తలు కొంత అసంతృప్తితో ఉన్నారు.. ఈ సమయంలో క్యాడర్ లో జోష్ నింపేందుకు పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటనలు పెట్టుకున్నట్లు తెలిసింది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరగనున్నాయి. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈసారి ఎక్కువ స్థానాల్లో పోటీ చేసేందుకు పవన్ కల్యాణ్ కార్యకర్తలను ముందుగా ప్రిపేర్ చేయడానికి ఈ కార్యక్రమం భుజానకెత్తుకున్నట్లు తెలిసింది. ప్రతి జిల్లాలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి వారికి సరైన భరోసా ఇవ్వడంతో పాటు భవిష్యత్ లో తన ప్రణాళిక ఏంటన్నది కూడా పవన్ వివరించే అవకాశముందని తెలుస్తుంది. దీనివల్ల పార్టీకి, క్యాడర్ కు మధ్య ఉన్న గ్యాప్ తొలిగిపోతుందని ఆయన భావిస్తున్నారు.ఎమ్మెల్యేలకు, కొందరు మంత్రులకు వార్నింగ్ ఎందుకు సర్దుకుపోతున్నానని... నిజానికి వచ్చే నెల నుంచి పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటన చేయాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేయడానికి జిల్లాల పర్యటనను సెప్టంబరు నుంచి చేస్తానని ఇటీవల మీడియాకు తెలిపారు. అందులో భాగంగానే ఈ నెలాఖరులోనే ఆయన విశాఖ జిల్లా కార్యకర్తల సమావేశానికి హాజరు కానున్నారు. కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ ఇప్పటికే సర్దుకుపోతున్నారన్న అభిప్రాయం కలిగింది. అయితే తాను ఎందుకు సర్దుకుపోతున్నానో కార్యకర్తలకు వివరించే అవకాశముంది. అలాగే జిల్లాలో టీడీపీ నేతలు సహరించకపోతే పార్టీ నాయకత్వానికి తెలియచేయడానికి ఒక నాయకుడిని కూడా నియమించే ఆలోచనను పవన్ కల్యాణ్ చేస్తున్నట్లు సమాచారం. మొత్తం మీద పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటన విశాఖ తో ప్రారంభమయినట్లేనని అంటున్నారు.

# డ్రోన్లతో ఆటకట్టిస్తున్నారు...

విశాఖపట్టణం, ఆగస్టు 22, ఏపీ పోలీసులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. కేసులను ఛేదించడంలో టెక్నాలజీని వాడుకుంటున్నారు. ముఖ్యంగా డ్రోన్ల సహకారంతో నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. డ్రగ్స్, గంజాయి సహా పలు నేరాలను అరికట్టడానికి పోలీసులు డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. డ్రోన్లతో నేరాలు సైతం తగ్గుముఖం



పడుతుండడం విశేషం. తాజాగా చిత్తూరు జిల్లాలో పోలీసులు డ్రోన్ల సాయంతో అంతర్ జిల్లా జూద ముఠా ఆట కట్టించారు. పొదల్లో పేకాట ఆడుతున్న వారిని డ్రోన్ల సాయంతో పట్టుకున్నారు. వారి నుంచి భారీగా నగదు, సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.చిత్తూరు జిల్లా ముసలి పేడు పొలాల్లో గుంపుగా కొంతమంది పేకాట ఆడుతున్నారు. దీనిపై సమాచారం రావడంతో పదిమంది పోలీసులు డ్రోన్ల సాయంతో వెతుకులాట ప్రారంభించారు. ఓ పొలం సమీపంలోని పొదల్లో ఎవరికీ కనిపించకుండా వారు పేకాట ఆడుతున్నారు. ఆ లోపలికి వెళ్లిన డ్రోన్.. అక్కడ పదుల సంఖ్యలో మనుషులు పేకాట ఆడుతున్నట్లు గుర్తించింది. పోలీసులకు సమాచారం రావడంతో ఆ పొదల్లోకి వెళ్లి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. తిరుపతికి చెందిన ఇద్దరు, కడప జిల్లాకు చెందిన ఐదుగురు, రాజంపేటకు చెందిన ఇద్దరు, మరో ఇద్దరు స్థానికులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.2,36,740 నగదు తో పాటు 12 సెల్ ఫోన్లు, నాలుగు బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. మరో 9 మంది పరారీలో ఉండడంతో వారి కోసం గాలిస్తున్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసుల చేతికి డ్రోన్ వచ్చింది. డ్రోన్ టెక్నాలజీని వాడుకొని నేరాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను పోలీసులు అరికడుతున్నారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో నిఘా పెంచారు. దొంగతనాలు, గంజాయి వినియోగం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలను డ్రోన్ల ద్వారా గుర్తిస్తున్నారు. డ్రోన్ల సాయంతో పోలీసులు నేరాలను నియంత్రిస్తున్నారు. ఊరికి దూరంగా ఉండే ఖాళీ స్థలాలు, శిధిల భవనాల్లో గంజాయి తాగుతున్న వారిని పట్టుకుంటున్నారు. బహిరంగంగా మద్యం తాగే వారిని, అసాంఘిక శక్తులు గుమిగూ డే ప్రాంతాలను సైతం గుర్తించి వేగంగా అక్కడకు చేరుకుంటున్నారు. వారిని అదుపులోకి తీసుకోగలుగుతున్నారు.విశాఖ జిల్లాలో మన్య ప్రాంతంలో విపరీతంగా గంజాయి సాగు అవుతోంది. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడుతున్న దాని మూలాలు విశాఖను చూపిస్తున్నాయి. దీంతో డ్రోన్ల సాయంతో గంజాయి సాగుపై దృష్టి పెట్టారు పోలీసులు. మన్య ప్రాంతంలో గంజాయి సాగుతున్న ప్రాంతాలను గుర్తించి దహనం చేస్తున్నారు. అప్పటినుంచి పోలీస్ శాఖలో డ్రోన్ల వినియోగాన్ని మరింత పెంచాలని నిర్ణయించారు. జిల్లాల్లో ప్రధాన పోలీస్ స్టేషన్లకు ఇప్పటికే డ్రోన్లు అందించారు. మిగతా పోలీస్ స్టేషన్లకు సైతం అందించనున్నారు.

# ఎన్డీయేకు జగన్ మద్దతు

విజయవాడ, ఆగస్టు 22,రాజకీయాల్లో ప్రత్యర్థి ఎవరో తెలుసుకోకపోతే మొదటికే మోసం వస్తుంది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు తన ప్రత్యర్థి ఎవరో తేల్చుకోలేకపోతున్నారు. ఏపీలో అధికారంలో ఉన్న కూటమికి ఢిల్లీలో మద్దతు పలికారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తాము బీజేపీ అభ్యర్థికే మద్దతు ఇస్తామని ఆ పార్టీ నేత బొత్స సత్యనారాయణ ప్రకటించారు. నెంబర్ గేమ్ ఉండొద్దన్నది తమ విధానమని అందుకే గతంలో ప్రణబ్ ముఖర్జీకి కూడా మద్దతిచ్చామని ఇప్పుడు బీజేపీకి మద్దతిస్తామని ప్రకటించారు. బొత్స ప్రకటన వైసీపీ వర్గాలను సైతం తీవ్రంగా నిరాశపరిచిందని చెప్పుకోవచ్చు.గత ఎన్నికల్లో జగన్ ఎవరి చేతిలో ఓడిపోయారు ?. ఎన్డీఏ చేతిలో ఓడిపోయారు. బీజేపీ నేతలు రాష్ట్రానికి వచ్చి జగన్ పై తీవ్ర విమర్శలు చేశారు. అవినీతి ఆరోపణలు చేశారు. చివరికి మూడు పార్టీల కూటమి ఆయనకు ప్రతిపక్ష నేత హోదా కూడా లేకుండా ఓడించింది. అయినా ఇప్పుడు ఎన్డీఏకే ఢిల్లీలో మద్దతు ప్రకటించారు.


పోనీ ఇప్పుడు కాకపోతే తర్వాత అయినా బీజేపీతో పొత్తులు పెట్టుకునే అవకాశాలు ఉన్నాయా అంటే అలాంటి చాన్సే లేదని రాజకీయ సమీకరణాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. జగన్ మోహన్ రెడ్డి ఓటు బ్యాంకు దళితులు, ముస్లింలు.. అంటే పూర్తిగా కాంగ్రెస్ ఓటు బ్యాంక్.ఆయన బీజేపీతో పొత్తులు పెట్టుకున్న మరుక్షణం ఆయన ఓటు బ్యాంక్ ఆయనకు దూరమైపోతుంది. అది రాజకీయంగా ఆత్మహత్యాసదృశం అవుతుంది. అందుకే గత ఎన్నికలకు ముందు బీజేపీతో పొత్తులు పెట్టుకోకుండా ఉండేందుకు జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా బీజేపీ పట్టించుకోలేదని చెబుతారు. ఎప్పుడూ పొత్తులు పెట్టుకోలేనప్పుడు.. ఇప్పుడు మద్దతు ఇవ్వడం ఎందుకన్న ప్రశ్న సహజంగానే వస్తుంది. జగన్మోహన్ రెడ్డి తీవ్రమైన అవినీతి ఆరోపణల్లో ఇరుక్కున్నారు. ఆయనపై ఉన్న సీబీఐ కేసులకు తోడు లిక్కర్ స్కాం సహా పలు కేసులు మెడకు చుట్టుకునే అవకాశాలు ఉన్నాయి. వివేకానందరెడ్డి హత్య కేసులో తదుపరి దర్యాప్తునకు సుప్రీంకోర్టు అనుమతి ఇస్తే..అది కూడా ఆయనకు చిక్కులు తెచ్చి పెడుతుదని చెబుతున్నారు

# అన్ని వంటనూనెల కన్నా ఇదే ది బెస్ట్ కుకింగ్ ఆయిల్!



ఆరోగ్యంగా ఉండాలంటే మనం తీసుకునే ఆహారంతో పాటు మనం వాడే వంట నూనె విషయంలో కూడా జాగ్రత్త వహించాలి. ఏం వంట నూనె ఉపయోగిస్తే మంచిది అనేది తెలుసుకోవాలి. ప్రస్తుతం మనం రైస్ బ్రాన్ ఆయిల్ గురించి తెలుసుకుందాం. రైస్ బ్రాన్ ఆయిల్, ఇతర వంట నూనెలతో పోలిస్తే, దాని పోషక గుణాల వల్ల చాలా ఎక్కువ మంది దీనిని వాడుతున్నారు. రైస్ బ్రాన్ ఆయిల్ తో ఆరోగ్య ప్రయోజనాలు బియ్యం గింజల పై పొర నుండి తీసిన ఈ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో మోనోఅన్‌సాచురేటెడ్, పాలీఅన్‌సాచురేటెడ్, సాచురేటెడ్ కొవ్వులు సరైన నిష్పత్తిలో ఉండటం వల్ల ఇది వంటకు మరింత ఆరోగ్యకరమైన ఎంపికగా మారుతుంది.ఈ నూనెలో ఒరిజానాల్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఒరిజానాల్ రక్త ప్రసరణను మెరుగుపరిచి గుండె ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది. రైస్ బ్రాన్ ఆయిల్ తో వంట లకు సహజ రుచి రైస్ బ్రాన్ ఆయిల్ లో విటమిన్ ఇ ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తూ కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. రైస్ బ్రాన్ ఆయిల్ వేయించడం, బేకింగ్ వంటి అనేక వంట పద్ధతులకు చాలా అనుకూలంగా ఉంటుంది. దీని రుచి చాలా మృదువుగా ఉంటుంది. వంటకాలపై ఎటువంటి ప్రభావం చూపదు. పైగా, రైస్ బ్రాన్ ఆయిల్ పదార్థాల సహజ రుచిని మరింత పెంచడానికి సహాయపడుతుంది. ఈ ఆయిల్స్ తో పోలిస్తే రైస్ బ్రాన్ ఆయిల్ బెస్ట్ ఇది అతి తక్కువ ధరలో మన గుండెకు ఆరోగ్య ప్రయోజనాలను అందించే నూనె.ఆలివ్ ఆయిల్ తో పోలిస్తే, రైస్ బ్రాన్ ఆయిల్ ధర తక్కువ. కొబ్బరి నూనెలా కాకుండా, ఇందులో కొవ్వుల నిష్పత్తి మెరుగ్గా ఉంటుంది, ఇది శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. సన్‌ఫ్లవర్ ఆయిల్‌లో ఒరిజానాల్ వంటి సమ్మేళనాలు ఉండవు. కనుక సన్ఫ్లవర్ ఆయిల్, ఆలివ్ ఆయిల్ తో పోల్చి చూస్తే రైస్ బ్రాన్ ఆయిల్ మంచిది. ఆరోగ్యానికి , పర్యావరణానికి మేలు చేసే ఆయిల్ రోజువారీ వంటకాల్లో రైస్ బ్రాన్ ఆయిల్ ను వాడటం వల్ల రుచి గానీ, నాణ్యత గానీ తగ్గకుండా పోషక విలువలను పెంచుకోవచ్చు. ఇది మన ఆరోగ్యానికి దోహదం చేయడమే కాకుండా పర్యావరణానికి కూడా మేలు చేస్తుంది. ధాన్యం పొట్టు వ్యర్థాలతో తీసే ఈ నూనె పర్యావరణ పరిరక్షణలోనూ భాగస్వామ్యం తీసుకుంటుంది.

# గట్ హెల్త్ కు బెస్ట్ ఫుడ్స్ – ఎన్నో సమస్యలకు పరిష్కారం..!!



ఆరోగ్యం గా ఉండాలంటే శరీరానికి పోషకాలు అవసరం. మనం తీసుకునే ఆహారం జీర్ణమై శరీరానికి శక్తిని ఇవ్వటంలో జీర్ణ వ్యవస్థ ప్రధాన భూమిక పోషిస్తోంది. కడుపు ఆరోగ్యం బాగుంటేనే శరీరం పూర్తి ఫిట్ గా.. అన్ని రకాల శక్తి అందుతుంది. ఏ మాత్రం జీర్ణవ్యవస్థ సక్రమంగా లేకపోయినా.. శరీరం లో ఎన్నో సమస్యలు మొదలవుతాయి. జీర్ణవ్యవస్థ బాగుండాలంటే గట్ ఆహారం చాలా అవసరం. దీని ద్వారా పూర్తిగా జీర్ణవ్యవస్థ సక్రమంగా పని చేస్తుంది. జీర్ణ క్రియను మెరుగు పర్చేందుకు కొన్ని ఫుడ్స్ ను తప్పనిసరిగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.జీర్ణవ్యవస్థను గట్ అని కూడా పిలుస్తారు. ఇది కడుపు, ప్రేగులు మరియు పెద్దప్రేగులను కలిగి ఉంటుంది. జీర్ణవ్యవస్థ సరిగ్గా పని చేయకపోవటానికి అనేక కారణాలు ఉంటాయి. అందులో అధిక యాంటీ బయోటిక్స్ వినియోగం.. ఒత్తిడి.. నిద్ర లేకపోవటం.. శారీరక వ్యాయామ లేమి.. ప్రాసెస్ చేసిన ఆహారం తీసుకోవటం వంటివి కారణాలుగా చెబుతున్నారు. ఆరోగ్యకరమైన గట్ నిర్వహణ కోసం పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళు, బీన్స్, గింజలు, తృణధాన్యాలు వంటివి అవసరం. ఎక్కువగా ఫైబర్ ఆహారం జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. పప్పులు, గింజలు, ధాన్యాలు లేదా గింజలు వంటి ఎంపిక చేసిన కూరగాయల వేరియంట్‌లలో లభించే ప్రీబయోటిక్ ఫైబర్‌ల నుండి గట్ ఆరోగ్యం చాలా వరకు ప్రయోజనం పొందవచ్చు. పండ్లు మరియు కూరగాయల ద్వారా శరీరానికి కావాల్సిన విటమిన్లు, ఖనిజాలు మరియు ఆరోగ్యాన్ని ఇచ్చే పదార్థాలు లభిస్తాయి.తిరుమల కొండకు ఉచిత ప్రయాణం, పరిమితం – ఇక ఫ్రీ బస్సులో ఇవి తప్పనిసరి..!!ర్ణవ్యవస్థలో ప్రేగులకు నీరు తప్పనిసరి. ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంతో పాటు పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది మరియు మలాన్ని మృదువుగా చేస్తుంది. మూలికలు, సుగంధ ద్రవ్యాలు, రంగు రంగుల పండ్లు మరియు కూరగాయలు, గింజలు మరియు గింజలు, గ్రీన్ – బ్లాక్ టీ, కాఫీ, కోకో మరియు డార్క్ చాక్లెట్ వంటి పాలీఫెనాల్స్ అధికంగా ఉండే ఆహారాలు గట్ మైక్రోబయోమ్ కు మేలు చేస్తాయి. పెరుగు, కిమ్చి, సౌర్‌క్రాట్, కేఫీర్, కొంబుచా మరియు టేంపే వంటి పులియబెట్టిన ఆహారాలు జీర్ణ ఆరోగ్యంకు ప్రయోజనకరం. ధ్యానం, నడక, తగినంత నిద్ర, ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం. వీటి ద్వారా జీర్ణ వ్యవస్థను బలోపేతం చేసుకుంటే.. శరీరం బలంగా.. ఆరోగ్యంగా ఉంటుంది. ఇతరత్రా సమస్యల పరిష్కారానికి మేలు చేస్తుంది.



# డయాబెటిస్ పేషెంట్స్ రాగిజావ ఎక్కువగా తాగుతున్నారా?

డయాబెటిస్.. ఇప్పుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారి. ప్రతి పదిమందిలో ఐదుగురు డయాబెటిస్ బాధితులు ఉంటున్నారంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. డయాబెటిస్ ను పట్టించుకోకపోతే మనకు తెలియకుండానే మన ప్రాణాలను హరిస్తుంది. డయాబెటిస్ తో బాధపడేవారు మందులు తీసుకోవడంతో పాటు ముఖ్యంగా లైఫ్ స్టైల్ చేంజ్ చేసుకోవడం చాలా అవసరం. అన్నానికి బదులుగా రాగిజావ తినే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించడం, ప్రతిరోజు వ్యాయామం చేయడం, యోగ సాధన చేయడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, ప్రతిరోజు ఏడు నుండి ఎనిమిది గంటల పాటు నిద్రపోవడం ఎంతో అవసరం. ఇక్కడ డయాబెటిస్ తో బాధపడేవారు డయాబెటిస్ ను కంట్రోల్ చేసుకోవడం కోసం చాలామంది అన్నానికి బదులుగా రాగిజావ ను తీసుకుంటున్నారు. రాగి జావతో డయాబెటిస్ బాధితులకు ప్రయోజనం కలుగుతుందా? అయితే రాగిజావ ని తీసుకోవడం మంచిదేనా? రాగి జావతో



డయాబెటిస్ బాధితులకు ప్రయోజనం కలుగుతుందా అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం.రాగులలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అంతేకాదు తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది. అటువంటి రాగులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడతాయి. రాగులలో ఉండే ఫైబర్ కారణంగా జీర్ణక్రియ మందగిస్తుంది. మధుమేహం ఉన్నవారికి ఇది మేలు చేస్తుందా? ఇది రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరగడానికి సహాయపడుతుంది. కాబట్టి ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తుందని చెప్పవచ్చు. ఇక్కడ చెక్కర స్థాయిలను వేగంగా రాగులు పెంచకపోవడం వల్ల, మధుమేహం ఉన్నవారు నిరభ్యంతరంగా తీసుకోవచ్చు. అయితే రాగిజావ ని తీసుకోవడంలో ఒక ప్రమాదం కూడా ఉంది. రాగి జావను మితంగా తీసుకుంటే అది మన బ్లడ్ షుగర్ లెవల్స్ ను కంట్రోల్ చేస్తుంది. మోతాదు కంటే ఎక్కువగా తీసుకుంటే డేంజర్ రాగి జావ ని తీసుకుంటే ఏమి కాదు అన్న ఉద్దేశంతో దానిని మోతాదు కంటే ఎక్కువగా తీసుకుంటే మళ్లీ అది మన బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగడానికి కారణమవుతుంది. పచ్చ జొన్నలు, సజ్జలు, కొర్రలు, ఒంద్రు కొర్రలు వంటి వాటితో పోల్చి చూస్తే రాగులు కాస్త త్వరగా షుగర్ లెవెల్స్ పెంచుతాయని చెప్పవచ్చు. రాగిజావ తీసుకోవాలంటే ఇలా చెయ్యండి కాబట్టి రాగిజావ ని తీసుకోవాలనుకునే వారు మితంగా తీసుకుంటే మంచిది. మీ ఆహారంలో మీరు రాగిజావ ను చేర్చాలి అనుకుంటే, మీ డయాబెటిస్ కు సంబంధించి చికిత్స తీసుకుంటున్న వైద్య నిపుణులతో సంప్రదించి ఆయన సూచన మేరకు తీసుకోవడం మంచిది.

# ఒత్తిడి ఉపశమనం, ప్రశాంతమైన నిద్ర.. ఈ ఒక్కటి ట్రై చెయ్యండి!

వంటింట్లో వెల్లుల్లిని చాలా ప్రధానంగా భావిస్తాము. నిత్యం మనం చేసే వంటలలో కూడా వెల్లుల్లి పాత్ర చాలా ఉంటుంది. వెల్లుల్లిలో మన శరీరానికి ఆరోగ్యాన్నిచ్చే అనేక మంచి గుణాలు ఉన్నాయి. ముఖ్యంగా వెల్లుల్లి నిద్రలేమి లక్షణాలను తగ్గించడంలో ఎంతగానో సహాయం చేస్తుంది. ఇటీవల జరిగిన అధ్యయనాలు వెల్లుల్లి యొక్క సహజ సమ్మేళనాలు నిద్ర నాణ్యతను మెరుగుపరచగలవని సూచిస్తున్నాయి. నిద్ర సమస్యలతో బాధపడుతున్న అనేక మంది వెల్లుల్లి తో నిద్రలో మెరుగుదలను చూసినట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. వెల్లుల్లి ప్రయోజనాలు వెల్లుల్లిలో విటమిన్లు అ, ః6, మాంగనీస్, మరియు కాల్షియం, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్లు ఇ, ఐ వంటి అనేక ఖనిజాలు ఉంటాయి. ఇది కాకుండా, వెల్లుల్లిలో అల్లిసిన్ వంటి శక్తివంతమైన సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ




ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటాయి. వెల్లుల్లిలో అలిసిన్ ఉంటుంది. ఇది వ్యాధినిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. మన ఇళ్ళలో ఉండే ఈ చిన్నగింజల్లో నూరు ఆరోగ్య ప్రయోజనాలు" వెల్లుల్లితో నిద్ర నాణ్యత.. అధ్యయన ఫలితాలు ఈ లక్షణాలు నిద్రలేమికి సాధారణ కారణాలైన ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గించడంలో సహాయపడవచ్చు. అదనంగా, వెల్లుల్లి యొక్క యాంటీఆక్సిడెంట్లు మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించగలవు, ఇది మెరుగైన నిద్రని ఇస్తుంది. అధ్యయనం ప్రకారం నిద్ర వ్యవధి మరియు నాణ్యతను మెరుగుపరచడంలో వెల్లుల్లి గణనీయమైన పాత్రను కలిగి ఉంది. రాత్రివేళ ఆహారంలో వెల్లుల్లిని చేర్చిన తర్వాత నిద్రపోయేవారు తక్కువ అంతరాయాలతో ఎక్కువ సేపు నిద్ర పోయారు.. అమృతం విషం" రాత్రి పడుకోబోయే ముందు వెల్లుల్లి మంచి నిద్రనిస్తుంది కనుక వెల్లుల్లి మన నిద్రకు దోహదం చేసే గొప్ప గుణాలు కలిగి ఉందని నమ్మవచ్చనే అభిప్రాయం ఉంది. రోజువారీ భోజనాలలో వెల్లుల్లిని చేర్చడం మంచిది. మన ఆరోగ్యానికి ఇది ఒక ఖర్చు తక్కువ విధానం. ఇది వివిధ వంటకాలలో వివిధ రకాలుగా ఉపయోగించవచ్చు. ఆహారంలో భాగంగా దీనిని తీసుకోవడం నిద్రకు మాత్రమే కాదు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలిగిస్తుంది.ఏది ఏమైనా రాత్రి పడుకోబోయే ముందు వెల్లుల్లిని తీసుకోవడం మంచి నిద్రకు దోహదం చేస్తుందని అధ్యయనం నిద్రలేమితో బాధపడే వారికి ఒక మంచి శుభవార్త చెప్పినట్టే భావించాలి.

# నిమ్మకాయ గింజలను తినొచ్చా... తింటే ఏమవుతుంది?

నిమ్మ గింజలలో ఫుల్ పోషకాలుఅయితే చాలామంది నిమ్మకాయలను వివిధ రకాలుగా ఆహారంలో భాగంగా చేయడానికి ప్రయత్నిస్తారు. ఈ క్రమంలో వారు అందులో ఉండే నిమ్మ గింజలను పడేస్తూ ఉంటారు. కానీ నిమ్మ గింజలలో కూడా మన శరీరానికి ఉపయోగపడే బోలెడన్ని పోషకాలు ఉంటాయని వీటిని పారేయకుండా ఉంటేనే మంచిదని పలువురు చెబుతున్నారు. ఇక నిమ్మ గింజలతో మనకు ఎటువంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి తదితర వివరాలను ప్రస్తుతం తెలుసుకుందాం.నిమ్మ గింజలతో ఆరోగ్యంనిమ్మకాయ లోనే కాదు నిమ్మకాయ గింజలలో కూడా మంచి పోషకాలు ఉంటాయి. నిమ్మకాయ గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్ సి వంటి ముఖ్యమైన పోషకాలు మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. నిమ్మకాయ గింజల్లో ఉండే ఫ్లేవనాయిడ్ లు, విటమిన్ సి వంటి యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. నిమ్మకాయ గింజల్లో ఉండే ఫైబర్ కారణంగా మన జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది.నిమ్మ గింజలతో ఈ ప్రయోజనాలు కూడానిమ్మకాయ గింజలు మలబద్ధకాన్ని తగ్గిస్తాయి. మన చర్మ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం లోను, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలోనూ నిమ్మ గింజలు ఎంతగానో దోహదం చేస్తాయి. మూత్రపిండాల్లో రాళ్ళను నివారించడానికి, ఐరన్ శోషణకు నిమ్మకాయ గింజలు దోహదం చేస్తాయి. నిమ్మ గింజలు గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఇవి మన శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి బాగా తగ్గిస్తాయి.ఖనీజూజూం బవవటబ: ఈ చిన్నగింజలు చేసే మాయతో ఒత్తిడి మాయం, సుఖ నిద్ర ఖాయం!నిమ్మ గింజలను ఇలా తీసుకోకూడదుఅంతేకాదు బరువు తగ్గడానికి కూడా నిమ్మ గింజలు



దోహదం చేస్తాయి. క్యాన్సర్ కణాల పెరుగుదలను నివారించడంలోనూ, నిమ్మ గింజలు కొన్ని రకాల బ్యాక్టీరియాను నివారించడానికి, ఫంగల్ ఇన్ఫెక్షన్ నుంచి కాపాడడానికి ఉపయోగపడతాయి. కాకుంటే నిమ్మ గింజలను అతిగా తీసుకోకూడదు, మితంగా తీసుకుంటే నిమ్మ గింజలు కూడా మంచి ప్రయోజనాలనే ఇస్తాయి.





# బాలయ్య వ్యక్తి కాదు.. అందుకే విలన్ గా చేస్తున్నా



నందమూరి బాలకృష్ణ పవర్ హౌస్ లాంటి వారంటున్నారు టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి. బాలకృష్ణ ఒక వ్యక్తి కాదని, ఆయనొక శక్తి అని కామెంట్ చేశారు ఆది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కలయికలో నాలుగో సినిమాగా అఖండ2 తాండవం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా లో ఆది పినిశెట్టి విలన్ గా నటిస్తున్నారు. బాలయ్య ఒక పవర్‌హౌస్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆది, బాలకృష్ణతో కలిసి వర్క్ చేయడం, ఆ ఎక్స్‌పీరియెన్స్ గురించి మాట్లాడారు. బాలయ్య ఒక పవర్‌హౌస్ అని, ఆయన స్క్రీన్ పై ఎలా కనిపిస్తారో, నిజ జీవితంలోనూ ఆయన వ్యక్తిత్వం అలానే ఉంటుందని, ఆయన దృఢ సంకల్పం, కష్టించి పని చేయాలనే తపన ఎంతోమందికి స్ఫూర్తినివ్వడంతో పాటూ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఆయన డైరెక్షన్ లో మ్యాజిక్ ఉంది బాలయ్య నుంచి తాను ఎన్నో విషయాలను నేర్చుకున్నానని చెప్పిన ఆది, బోయపాటి శ్రీను డైరెక్షన్ లో ఓ మ్యాజిక్ ఉంటుందని, బాలయ్య- బోయపాటి కాంబోలో సినిమా అంటే అది నెక్ట్స్ లెవెల్ లో ఉంటుందని, అలాంటి సినిమాలో తనకు ఛాన్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నట్టు ఆది చెప్పుకొచ్చారు. కాగా బోయపాటి దర్శకత్వంలో ఆది గతంలో నటించిన సందర్భాలున్నాయి. విలన్ పాత్రలకు లిమిట్స్ ఉండవు ఓ వైపు హీరోగా నటిస్తూ కూడా విలన్ పాత్రలు చేయడంపై కూడా ఆది ఈ సందర్భంగా మాట్లాడారు. మనిషిలో మంచీ, చెడూ రెండూ ఉంటాయని, పాజిటివ్ పాత్రలు మాత్రమే చేస్తుంటే కొంతకాలానికి వాటిపై ఇంట్రెస్ట్ తగ్గుతుందని, కానీ విలన్ క్యారెక్టర్లకు ఎలాంటి లిమిట్స్ ఉండవని, పైగా విలన్ క్యారెక్టర్ లో నటనకు ఎక్కువ ఆస్కారం ఉంటుందని, అందుకే విలన్ క్యారెక్టర్లు ఇంట్రెస్టింగ్ గా ఉంటాయని పేర్కొన్నారు ఆది. ఎక్కువవుతున్న వాయిదా వార్తలు ఇక అఖండ2 విషయానికొస్తే ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. కానీ పోస్ట్ ప్రొడక్షన్ లేటవుతుందని, సినిమా వాయిదా పడటం తప్పదని ఫిల్మ్ నగర్ సర్కిల్స్ లో వార్తలు వినిపిస్తున్నాయి. ప్రగ్యా జైస్వాల్, సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నారు.



# ఓజిలో స్పెషల్ ఎట్రాక్షన్ అదేనట!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న సినిమాల్లో ఓజి సినిమాపై ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. పవన్ హీరోగా సుజిత్ దర్శకత్వంలో సినిమా వస్తుందని అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచే ఈ సినిమాపై భారీ హైప్ నెలకొనగా, సినిమా నుంచి గ్లింప్స్ వచ్చాక ఆ హైప్ ఇంకాస్త పెరిగింది. అందుకే ఓజికి సంబంధించిన ఎవరు ఎక్కడ కనిపించినా పవన్ ఫ్యాన్స్ సందర్భంతో పన్లేకుండా ఓజి ఓజి అని అరుస్తూ తెగ గోల చేశారు. ఓజి ఫస్ట్ సింగిల్‌కు సూపర్ రెస్పాన్స్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతున్న ఓజి సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేయగా, రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను మొదలుపెట్టింది. అందులో భాగంగానే మొన్నీ మధ్య ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేసి ఆ సాంగ్ తో ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ ను అందుకున్నారు. ఓజి సెకండ్ సింగిల్‌గా మెలోడీ ఓజాస్ గంభీర అంటూ సాగే ఫస్ట్ సాంగ్ పవన్ ఫ్యాన్స్ ను విపరీతంగా ఆకట్టుకోగా, ఇప్పుడు సెకండ్ సాంగ్ రిలీజ్ కు ప్రణాళికలు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. అయితే ఓజి నుంచి రెండో పాటగా మేకర్స్ ఓ మంచి మెలోడీ సాంగ్ ను రిలీజ్ చేయనున్నట్టు సమాచారం. ఈ సాంగ్ లో పవన్ కళ్యాణ్ తో పాటూ హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్ కూడా కనిపించనున్నారు. యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఓజి లో ఈ రొమాంటిక్ సాంగ్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలవనుందని, ఈ సాంగ్ కు తమన్ ఇచ్చిన ట్యూన్ తో పాటూ పవన్- ప్రియాంకల కెమిస్ట్రీ ఈ సాంగ్ ను స్పెషల్ గా నిలబెడుతుందని టాక్ వినిపిస్తోంది. ఈ మెలోడీ సాంగ్ ను నెక్ట్స్ వీక్ రిలీజ్ చేయనున్నారని, త్వరలోనే ఆ సాంగ్ కు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే వీలుందని తెలుస్తోంది.

# ఇండియన్ సినిమాకు 'వన్ అండ్ ఓన్లీ' మెగాస్టార్..!



మెగాస్టార్ చిరంజీవి అనేది మెగా ఫ్యాన్స్ కి ఒక ఎమోషన్. ఇండియన్ సినిమా హిస్టరీలో చిరంజీవికి ప్రత్యేకమైన పేజీలు ఉంటాయి. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చి తనకంటూ మెగా అభిమానుల సంద్రాన్నే ఏర్పాటు చేసుకున్నారు ఆయన. యాక్టర్ అవ్వాలనుకున్న కల సాకారం చేసుకునేందుకు ప్రతి అవకాశాన్ని వదులుకోకుండా వాడుకున్నారు. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ముందు చిన్న చిన్న పాత్రలు చేసి ఆ తర్వాత సైడ్ రోల్స్, విలన్ రోల్స్ చేసి అక్కడ టాలెంట్ చూపించి లీడ్ రోల్స్ చేస్తూ వచ్చారు. కెరీర్ తొలినాళ్లలో.. చిరంజీవి 1978లో కెరీర్ ప్రారంభించారు. ఆయన కెమెరా ముందుకు వెళ్లింది పునాదిరాళ్లు అయినా ముందు రిలీజైంది మాత్రం ప్రాణం ఖరీదు సినిమా. బాపు, కె.బాలచందర్ లాంటి డైరెక్టర్స్ తో కెరీర్ తొలినాళ్లలో పనిచేసిన చిరంజీవి తన కెరీర్ ని ఎలా మలచుకోవాలో డిసైడ్ అయ్యారు. అదే క్రమంలో పున్నమి నాగు, కోతల రాయుడు, మొగుడు కావాలి సినిమాలు చేసి ప్రేక్షకులను అలరించారు. అదే దారిలో చట్టానికి కళ్లులేవు, న్యాయం కావాలి, ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య, అభిలాష, మంచు పల్లకి సినిమాలతో ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు చిరంజీవి. ఐతే చిరంజీవి కెరీర్ ని మలుపు తిప్పిన సినిమా ఖైదీ. 1983లో వచ్చిన ఆ సినిమా ఆయన్ను సూపర్ క్రేజ్ తెచ్చింది. చిరంజీవికి తిరుగులేని క్రేజ్.. ఖైదీ సినిమా తెలుగు సినిమాల్లో కొత్త రికార్డులు సృష్టించింది. ఆ సినిమాతో మెగాస్టార్ చిరంజీవికి తిరుగులేని క్రేజ్ వచ్చింది. చిరంజీవి సినిమాల్లో డ్యాన్సులు స్పెషల్ ఎట్రాక్షన్. ఆయన కొత్త కొత్త స్టెప్పులు ఇంట్రడ్యూస్ చేశారు. అలా స్టెప్పులేస్తూ, యాక్షన్ సినిమాలు చేస్తూ బ్లాక్ బస్టర్ హిట్లు కొట్టారు చిరంజీవి. ప్రాణం ఖరీదు, పునాది రాళ్లు నుంచి భోళా శంకర్ వరకు చిరంజీవి 155 సినిమాల ప్రస్థానం గురించి ఎంత చెప్పినా తక్కువే. చిరంజీవి కేవలం రీల్ హీరో మాత్రమే కాదు రియల్ హీరో కూడా.. ఆపద సమయాల్లో అభిమానులకు అండగా ఉంటారు చిరంజీవి. చిరంజీవి బ్లడ్ అండ్ ఐ బ్యాంక్ ద్వారా ఎంతోమందికి జీవితాన్ని అందిస్తున్నారు.




# మెగా విశ్వంభర: 70లో నెవ్వర్ బిఫోర్ స్టైల్



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి వయసు పెరుగుతున్నా క్రేజ్ అస్సలు తగ్గడం లేదు. ఇకపోతే ఆయన కొత్త సినిమాలు ఒక్కోటి అప్‌డేట్ ఇస్తున్న కొద్దీ హైప్ రెట్టింపు అవుతుంది. ప్రస్తుతం మెగాస్టార్ వరుస ప్రాజెక్టులలో బిజీగా ఉన్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ ఎంటర్‌టైనర్, బాబీతో మరో మాస్ ప్రాజెక్ట్, అలాగే విశ్వంభర అనే సోషియో ఫాంటసీ అడ్వెంచర్ ఇప్పటికే లైన్‌లో ఉన్నాయి. ఈ సినిమాలు అన్ని విభిన్న జానర్స్‌లో ఉండటంతో ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ దక్కనుంది. 'బింబిసార' ఫేమ్ వశిష్ట మల్లిడి దర్శకత్వంలో వస్తున్న విశ్వంభర, ఇప్పటికే టాలీవుడ్‌లోనే కాకుండా ఇండియన్ సినిమా స్థాయిలోనూ పెద్ద అంచనాలు క్రియేట్ చేసింది. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఫ్యాంటసీ, విజువల్ ఎఫెక్ట్స్‌తో అద్భుతమైన అనుభూతిని అందిస్తుందని మేకర్స్ చెబుతున్నారు.కీరవాణి సంగీతం, భారీ తారాగణం ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. చిరంజీవి 70వ బర్త్‌డే సందర్భంగా మేకర్స్ ఓ కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. అందులో చిరంజీవి తన స్టైల్‌కు సిగ్నేచర్ లాంటి డ్యాన్స్ పోజ్‌తో కనిపించడం ఫ్యాన్స్‌ను తెగ ఆకట్టుకుంది. ఫుల్ ఎనర్జీతో, చార్మింగ్‌గా ఉన్న ఈ లుక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇప్పటికే రిలీజ్ చేసిన గ్లింప్స్‌తో పాటు ఈ పోస్టర్ కూడా సినిమాపై అంచనాలను మరింత రెట్టింపు చేసింది. ఇక ఫ్యాన్స్ ట్రెండింగ్ హ్యాష్‌ట్యాగ్స్‌తో విశ్వంభర పోస్టర్‌ను విస్తృతంగా షేర్ చేస్తున్నారు. ఇది మాత్రం మెగా మాస్ బియాండ్ యూనివర్స్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. చిరంజీవి వయసుతో సంబంధం లేకుండా ఇంత స్టైల్‌గా, యంగ్ లుక్‌లో కనిపించడం నెటిజన్లను ఆశ్చర్యపరుస్తోంది. విశ్వంభర సినిమా రిలీజ్ కోసం మేకర్స్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. వచ్చే ఏడాది సమ్మర్ 2026లో ఈ ప్రాజెక్ట్ గ్రాండ్‌గా థియేటర్స్‌కి రానుంది. అప్పటివరకు గ్లింప్స్, పోస్టర్స్, టీజర్స్‌తో ఫ్యాన్స్‌ని ఎంటర్‌టైన్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. భారీ బడ్జెట్‌తో, వరల్డ్ క్లాస్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో వస్తోన్న ఈ సినిమా టాలీవుడ్ స్థాయిని మళ్లీ ప్రపంచానికి చాటనుంది.

## బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పదేళ్లలో 20 తొక్కిసలాటలు.. అసెంబ్లీ వేదికగా ప్రతిపక్షాలపై కర్ణాటక సీఎం ఫైర్



న్యూఢిల్లీ: బెంగళూరు లోని చిన్నస్వామి స్టేడియం లో ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విమర్శలకు దారితీసింది. కర్ణాటక సర్కారు వైఫల్యంవల్లే తొక్కిసలాట జరిగిందని నాటి నుంచి ఈ ఘటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.ఈ విమర్శలపై సీఎం సిద్ధరామయ్య శుక్రవారం అసెంబ్లీ వేదికగా స్పందించారు. గత పదేళ్లలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 20 తొక్కిసలాట ఘటనలు జరిగాయని, వాటిపై భాజపా నేతలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. 2008లో హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో తొక్కిసలాట, అదే ఏడాది జోధ్‌పూర్ తొక్కిసలాట, 2021లో హరిద్వార్ తొక్కిసలాట, 2013లో రతన్‌గఢ్ తొక్కిసలాట, 2023లో మధ్యప్రదేశ్‌లో తొక్కిసలాట, 2024 హాత్రాస్‌లో తొక్కిసలాట ఘటనలు జరిగాయని, ఆ ఘటనల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోయినప్పుడు బీజేపీ నేతలు ఏం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈ ఏడాది జనవరిలో ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించిన కుంభమేళాలో తొక్కిసలాట జరిగి 39 మంది ప్రాణాలు కోల్పోతే ఆ రాష్ట్ర ప్రభుత్వం మృతుల వివరాలు కూడా వెల్లడించలేదని సిద్ధరామయ్య ఆరోపించారు. 'ఆర్సీబీ తొలిసారి ఐపీఎల్ టైటిల్ గెలువడంతో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో సంబురాలు నిర్వహించారు. ఈ సంబురాలకు అభిమానులు భారీ సంఖ్యలో హాజరుకావడంతో తొక్కిసలాట జరిగింది. ఒక్కోసారి ప్రజల అభీష్టానికి తలవంచాల్సి వస్తుంది. కాబట్టి మేం కూడా విజయోత్సవాల్లో పాల్గొన్నాం' అని చెప్పారు.కాగా ఈ ఏడాది జూన్‌లో చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటన అప్పట్లో కలకలం రేపింది. ఘటనపై దర్యాప్తునకు కర్ణాటక ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఈ కమిషన్ పలువురు ప్రత్యక్ష సాక్షులు, క్రికెట్ సంఘం అధికారులు, పోలీస్ అధికారుల వాంగ్మూలాలను రికార్డు చేసింది. ఆర్సీబీ విజయోత్సవ ఈవెంట్‌లో తీవ్ర భద్రతా వైఫల్యం ఉన్నట్లు గుర్తించింది. స్టేడియం లోపల కేవలం 79 మంది పోలీసులను మాత్రమే మోహరించారని, ఘటనా స్థలం వద్ద అంబులెన్స్‌లు లేవని తెలిపింది. పోలీసు యంత్రాంగం వైఫల్యం స్పష్టంగా ఉందని నివేదికలో కమిషన్ పేర్కొంది.ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి ఆర్సీబీ, కర్ణాటక క్రికెట్ బోర్డు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థపై పలు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. కర్ణాటక హైకోర్టు కూడా ఈ కేసును విచారిస్తున్నది.

## గాజా సిటీలో తీవ్ర దుర్భిక్షం.. ధ్రువీకరించిన యూఎన్ నివేదిక

జెరుసలాం: ఇజ్రాయిల్, హమాస్ మధ్య సాగుతున్న పోరుతో.. గాజా సిటీలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ సిటీలో ఆర్తనాదాలు వినిపిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితికి చెందిన శాఖ ధ్రువీకరించింది. ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూర్టీ ఫేస్ క్లారిఫికేషన్(ఐపీసీ) తొలిసారి తన వార్నింగ్‌ను అయిదో దశకు చేర్చింది. ఆ వార్నింగ్ స్థాయి బట్టి.. గాజాలో తీవ్ర దుర్భిక్షం ఉన్నట్లు స్పష్టం అవుతున్నది. గాజాలోని గాజా సిటీతో పాటు పరిసర ప్రాంతాల్లో ఆకలి కేకలు వినిపిస్తున్నట్లు రిపోర్టులో వెల్లడించారు. ఆ తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఈనెలాఖరులోగా డెయిర్ అల్ బాలాహ్, ఖాన్ యూనిస్‌కు కూడా చేరనున్నట్లు తెలుస్తోంది.గాజా స్ట్రిప్‌లో ఉన్న సుమారు అయిదు లక్షల మంది ప్రజలు ఆకలితో బాధపడుతున్నారు. దుర్భిక్ష పరిస్థితులకు చెందిన రకరకాల విశ్లేషణను ఐపీసీ అందిస్తుంది. దీనిలో భాగంగా యూఎన్‌కు చెందిన ఐపీసీ శాఖ.. 59 పేజీల నివేదికను తయారు చేసింది. అయితే ఐపీసీ ఇచ్చిన నివేదికలో నిజం లేదని ఇజ్రాయిల్ ఆరోపించింది. ఐపీసీ అంచనా వేసిన విధానాలను తప్పుపడుతున్నట్లు ఇజ్రాయిల్ పేర్కొన్నది. హమాస్ చెప్పిన అబద్ధాలను ఐపీసీ తన రిపోర్టులో చెప్పిందని ఇజ్రాయిల్ ఆరోపించింది.గాజాలో ఉన్న మరో ఇద్దరు గవర్నర్ల అభిప్రాయాలను ఇంకా సేకరించలేదని ఐపీసీ చెబుతోంది. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెర్రస్ మాత్రం ఐపీసీ నివేదిక పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. గాజాలో భయానక పరిస్థితులు ఉన్నాయని ఆ నివేదిక ద్వారా తెలుస్తోందన్నారు. గాజా పరిస్థితులకు మిస్టరీ కారణం కాదు అని, ఆ విపత్తు మానవ విధ్వంసం అని ఆయన పేర్కొన్నారు. మానవత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దుర్భిక్షం కేవలం ఆకలి బాధకు సంబంధించిన అంశం కాదు అని, మానవ మనుగడకు కావాల్సిన అన్ని వ్యవస్థలు కుప్పకూలాయని ఆయన ఆరోపించారు.తక్షణమే గాజాలోకి ఆహారాన్ని పంపాలని యూఎన్‌కు చెందిన నాలుగు శాఖలు డిమాండ్ చేశాయి. ఎఫ్ఏవో, యునిసెఫ్, డబ్ల్యూఎఫ్‌పీ, డబ్ల్యూహెచ్‌వోలు సంయుక్త ప్రకటన చేశాయి. గాజాలో వెంటనే కాల్పుల విమరణ పాటించాలని ఆ సంస్థలు డిమాండ్ చేశాయి. ఆకలి చావులను అడ్డుకోవాలంటే నిరవధిక సాయం అందాలన్నాయి.

## మంత్రి పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

కోటపల్లి : రాష్ట్రంలో దౌర్జన్యపాలన కొనసాగుతుంది. మంత్రుల పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడం పరిపాటిగా మారింది. శుక్రవారం రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్‌పర్యటన నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా కోటపల్లి మండలం దేవరవాడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.ఇటీవల కురిసిన వర్షాలకు జరిగిన పంట నష్టం సందర్శనకు మంత్రి రానుండగా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు అసంపల్లి అనిల్ , అసరెల్లి నూతన్, గడ్డి శంకర్‌ను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్ట్ , కేసులు ఎన్ని పెట్టినా బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కోసం అలుపెరుగని పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. పంట నష్టం సర్వే కు వచ్చిన మంత్రి వివేక్ నష్ట పోయిన పంటలకు ఎకరానికి 50 వేల పరిహారం అందచేయాలని డిమాండ్ చేశారు.

## నల్లగొండను తాకిన మార్వాడి వ్యతిరేక ఉద్యమం

నీలగిరి, ఆగస్టు 22 : తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ పట్టణంలో జరుగుతున్న మర్వాడి వ్యతిరేఖ ఉద్యమం నల్లగొండను కూడా తాకింది. తెలంగాణ రాష్ట్ర బంద్ కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వ్యాపారస్తులు, జిల్లా కేంద్రంలోని అన్ని మొబైల్ దుకాణాలతో పాటు శానిటరీ, ఎలక్ట్రికల్, కిరాణ అసోసియేషన్, ఎలక్ట్రికల్స్, హార్డ్‌వేర్ అసోసియేషన్, వస్త్ర దుకాణాలు, స్టీల్, సిమెంట్ అసోసియేషన్, స్వర్ణకారులు, చెప్పుల దుకాణాలు, హెయిర్ సెలూన్స్, రెడీమేడ్ దుకాణాలు, అన్ని వ్యాపార సముదాయాల వారు స్వచ్ఛందంగా బంద్ చేసి నిరసనలో పాల్గొన్నారు. మార్వాడీలు నకిలీ వస్తువులను తీసుకువచ్చి ప్రజలను మోసం చేయడమే కాకుండా, నిరుద్యోగుల పొట్ట కొడుతున్నారని ఆరోపిస్తూ వందలాది మంది జిల్లా




కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.ర్యాలీకి అనుమతి లేదంటూ నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ వై.సైదులు ర్యాలీని అడ్డుకున్నారు. దీంతో స్థానిక వ్యాపారులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం చేటుచేసుకుంది. తెలంగాణ బచావో.. మార్వాడి హఠావో, మార్వాడి గో బ్యాక్ అంటూ, పోలీసులు సహకరించాలని, తమ పొట్టలు కొట్టవద్దంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు నిరసనకారులను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అనంతరం మొబైల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అరెస్టులతో గో బ్యాక్ మార్వాడి ఉద్యమాన్ని ఆపలేరన్నారు. తెలంగాణలో బతకాలంటే తెలంగాణ ఉనికిని చాటుతూ మార్వాడీలు బతకాల్సిందేనన్నారు. హోల్‌సేల్ వ్యాపారాలు చేసే మార్వాడీలకు తెలంగాణలో స్వాగతమిస్తామని, స్థానిక వ్యాపారస్తుల పొట్ట కొట్టడానికి వచ్చిన రిటైల్ వ్యాపారులను మాత్రం తరిమి కొడతామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం చొరవ తీసుకుని మార్వాడీల అరాచకాలను నియంత్రించాలన్నారు. మార్వాడీల అరాచకాలను తట్టుకోలేక ఎంతోమంది చిరు వ్యాపారస్తులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మొబైల్ షాప్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, ఎండీ అబ్దుల్ సమీ, ఖలీమ్, కరుణాకర్ రెడ్డి, మందడి రాంరెడ్డి, శేఖర్, స్టార్ మొబైల్ అజీజ్, వివిధ సంఘాల నాయకులు, ఎలక్ట్రిక్ షాపుల నిర్వాహకులు, ఎంటీ మార్కెట్ నిర్వాహకులు, వైశ్యులు పాల్గొన్నారు.

## 'ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి'

నల్లగొండ రూరల్, ఆగస్టు 22 : ఈ నెల 25న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష పోస్టర్‌ను శుక్రవారం నల్లగొండ పట్టణంలోని బీపీ మండల్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా



బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్వి యాదవ్ హాజరై మాట్లాడారు. ఈ 25న సోమవారం ఉదయం 10 గంటలకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య తలపెట్టే సత్యాగ్రహ దీక్షకు నల్లగొండ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీసీలు తరలి రావాలని పిలుపునిచ్చారు.కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన అల్లివేణి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి పద్మ, కోశాధికారి జేరిపోతుల రమేశ్ గౌడ్, అధికార ప్రతినిధి పుట్టా వెంకన్న గౌడ్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మునస ప్రసన్న కుమార్, బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు బక్కతట్ల వెంకన్న యాదవ్, పున్న రవీందర్, జిల్లా కార్యదర్శి కుకుడాల ఏడుకొండలు, వల్లకీర్తి శ్రీనివాస్, వడ్డేబోయిన రామకృష్ణ, ఏ.తిరుపతయ్య గౌడ్, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీశ్ యాదవ్, బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భరద్వాజ్, యూత్ టౌన్ ప్రెసిడెంట్ అంబటి శివ, హరిబాబు, కస్తూరి రవీందర్, అరవింద్ గౌడ్, పలనాటి మోహన్, బాత్క సతీశ్ యాదవ్ పాల్గొన్నారు.

## విద్యార్థి పోరుబాట యాత్రను జయప్రదం చేయండి : పీడీఎస్‌యూ

ఇల్లెందు, ఆగస్టు 22 : పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25 నుండి 30వ తేదీ వరకు చేపట్టే విద్యార్థి పోరుబాట యాత్ర చర్లలో ప్రారంభం అవుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం ఇల్లెందు పట్టణ అధ్యక్ష, కార్యదర్శి బి.సాయి, ఏ.పార్థసారథి విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఇల్లెందు పట్టణం చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్‌లో పీడీఎస్‌యూ ఇల్లెందు పట్టణ ముఖ్యుల సమావేశం జరిగింది. గంగాధర గణేశ్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక విద్యారంగ సమస్యలు రోజురోజుకు మరింత జఠిలమవుతున్నాయే తప్పా పరిష్కారం దిశగా ముఖ్యమంత్రి చొరవ చూపడం లేదన్నారు.రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా విద్యా శాఖ మంత్రి నియమించకపోవడం, పాఠశాల, కళాశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను, మండలాలు, జిల్లాల్లో ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఓ పోస్టులను భర్తీ చేయకపోవడం, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడంలో జాప్యం చేయడం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వంగా తేలిపోయిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సోయి తెచ్చుకుని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ ఇల్లెందు పట్టణ నాయకులు శ్రావణి, భాను, విష్ణు, సాయి, అఖిల్, మణి, భార్గవి పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా అయోధ్య-కాశీ పుణ్యక్షేత్ర యాత్ర: రూట్, ప్యాకేజీ, షెడ్యూల్..!!

భారత్ గౌరవ్ రైలు తెలుగు రాష్ట్రాల మీదుగా మరో టూర్ ప్యాకేజీ ఖరారైంది. అయోధ్య- కాశీ పుణ్యక్షేత్ర యాత్ర కోసం ఐఆర్‌సీటీసీ ఆధ్వర్యంలో భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలును నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. 9 రాత్రులు / 10 రోజులుతో ఈ టూర్ కొనసాగనుంది. అయోధ్య, వారణాసి తో పాటుగా పలు పుణ్య క్షేత్రల సందర్శన... గంగా హారతి ఉండనునున్నాయి. ఈ రైలు రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా కొనసాగనుంది. దీనికి సంబంధించి ప్యాకేజీని అధికారులు వెల్లడించారు.అయోధ్య-కాశీ పుణ్యక్షేత్ర యాత్ర కోసం భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు సెప్టెంబరు 9న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుంది. 10 రోజుల యాత్రలో పూరి జగన్నాథ ఆలయం, కోణార్క్ సూర్యదేవుని ఆలయం, డియోఘర్‌లోని బాబా బైద్యనాథ్ ఆలయం, వారణాసిలో కాశీ విశ్వనాథ ఆలయం, విశాలాక్షి, అన్నపూర్ణ దేవి ఆలయాలు, గంగా హారతి సందర్శనతో పాటు అయోధ్యలోని రామ జన్మభూమి, హనుమాన్‌గరి, ప్రయాగరాజ్‌లో త్రివేణి సంగమం వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవచ్చు.అదే విధంగా ఈ రైలు కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం స్టేషన్ల మీదుగా ప్రయాణిస్తుంది. యాత్ర ప్యాకేజీలో స్లీపర్ క్లాస్ ధర రూ.17వేలు, త్రీటైర్ ఏసీ రూ.26,700, టూటైర్ ఏసీ టికెట్ ధర రూ.35వేలని తెలిపారు. ప్యాకేజీలో భాగంగా భోజనం, వసతి, రవాణా సౌకర్యాలు కల్పిస్తారని, వెల్లడిచారు. ప్యాకేజీలో రోజుకు మూడు పూటల భోజనం, వసతి, రవాణా సౌకర్యాలు ఉంటాయి.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు టీఎల్‌ఎంలు దోహదం : డీఈవో యాదయ్య




హాజీపూర్ : విద్యార్థులకు నాణ్యమైన, సులభమైన విద్యను అందించేందుకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆదిలాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య అన్నారు. హాజీపూర్ మండలం సబ్బేపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం టీఎల్‌ఎం మేళాను తహసీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్‌పాండే ప్రారంభించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఈవో మాట్లాడుతూ విద్యార్థులకు సులభమైన పద్ధతిలో , తక్కువ ఖర్చుతో , వివిధ పాఠశాలల ఆలోచన విధానాన్ని వేరే పాఠశాలలు పంచుకోవడానికి టీఎల్‌ఎం మేళాలు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఉత్తమ ప్రదర్శన చేసిన టీఎల్‌ఎంలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పోటు తిరుపతిరెడ్డి, జిల్లా సెక్టోరియల్ అధికారులు చౌదరి, సత్యనారాయణమూర్తి, విజయలక్ష్మి , సబ్బేపల్లి కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, ముల్కల్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశం, దొనబండ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు , రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## పెన్‌పహాడ్ మండలంలో డెంగ్యూ కేసులు నమోదు

పెన్‌పహాడ్, ఆగస్టు 22 : సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలో డెంగ్యూ కేసులు కలకలం రేపుతున్నాయి. ఇప్పటి వరకు మండలంలో ఐదు డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అనంతారంలో ముగ్గురు, అదేవిధంగా చీదెళ్లలో ఒక ఇంట్లోనే ఇద్దరూ డెంగ్యూ భారిన పడ్డారు. బాధితులు సూర్యాపేటలో గల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.పెన్‌పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడు రాజేశ్ స్పందిస్తూ.. డెంగ్యూతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి తొలగించాలి. వారానికి ఒక్కరోజైనా ఇంటిలోపల, బయట నీరు నిల్వ ప్రదేశాలను గుర్తించి శుభ్రం చేయాలన్నారు. అధిక జ్వరం, తలనొప్పి, వెన్నునొప్పి, కీళ్ల నొప్పులు, శరీరంపై ఎర్రటి మచ్చలు, కొన్ని సందర్భాల్లో ముక్కులోంచి రక్తం రావడం, చిన్నారులు చాలా నిరసంగా, చికాకుగా ఉండటం, విపరీతంగా పొట్ట నొప్పి, వాంతులు వంటి లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు

## ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : రవీందర్‌రావు



మునుగోడు, ఆగస్టు 22 : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి డిప్యూటీ కమిషనర్ రవీందర్ రావు అన్నారు. "పనుల జాతర" లో భాగంగా శుక్రవారం మునుగోడు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించి పనులు ప్రారంభించారు. కొంపల్లి గ్రామంలో జరిగిన గ్రామ సభ, పనుల జాతరలో ఆయన పాల్గొని మాట్లాడారు.భూగర్భ జలాలు పెంపొందించడానికి ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టాలన్నారు. గ్రామంలో చేపట్టిన పనులను (గ్రామ పంచాయతీ వద్ద వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, జడ్పీహెచ్ఎస్, ప్రైమరీ స్కూల్స్ లో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, డీపీఓ కె.వెంకయ్య, ఏపీడీ నవీన్, ఎంపీడీఓ యుగంధర్, ఎంపీఓ అథర్ పర్వేజ్, పంచాయతీ కార్యదర్శి స్వామి, ఇన్‌చార్జి ఏపీఓ నాగరాజు, ఈసీ మల్లేశ్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రూ.5 వేలు లంచం తీసుకుంటు పట్టుబడ్డ సబ్ రిజిస్ట్రార్

ఆదిలాబాద్ : ఏసీబీ వలకు మరో అధికారి చిక్కాడు. లంచం తీసుకుంటూ ఆదిలాబాద్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ పట్టుబడ్డాడు. శుక్రవారం మధ్యాహ్నం రిజిస్ట్రార్ కార్యాయంలో బాధితుడు మన్నూర్‌ఖాన్ నుంచి సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ రెడ్డి రూ. 5 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. బేల మండలం సిరిసన్నకు చెందిన మన్నూర్ ఖాన్ గిఫ్ట్ డీడ్ కోసం డాక్యుమెంట్ రైటర్ ద్వారా రిజిస్ట్రార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు.గిఫ్ట్ చేయడానికి సబ్ రిజిస్ట్రార్‌రూ. 10 వేలు డిమాండ్ చేశారు. రూ.5 వేలకు ఒప్పందం కుదరగా మధ్యాహ్నం సమయంలో సబ్ రిజిస్ట్రార్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అధికారితోపాటు సిబ్బందిని విచారిస్తున్నారు.

# పిఠాపురం పాదగయ క్షేత్రంలో మహిళలకుసామూహిక వరలక్ష్మీ వ్రతాలు



కాకినాడ(విజయసారధి):కాకినాడ జిల్లా పిఠాపురం పాదగయ క్షేత్రం శ్రావణమాసం పురస్కరించుకొని చివర ఐదవశుక్రవారం కావడంతో పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తన నియోజవర్గంఆడపడుచులకు శ్రావణమాసం పూజకు పసుపు, కుంకుమ, చీర ను పూజకు వచ్చిన ప్రతి మహిళలకు జనసేన నాయకులు కార్యకర్తలు మహిళకు పంపిణీ నిర్వహించారు. అనంతరంమహిళలకు ఆలయం లోపల సామూహికవరలక్ష్మి పూజ ను పురోహితులు శాస్త్ర యుక్తంగా నిర్వహించారు .ఈ పూజ లో కూర్చున్న మహిళలకు ఉచితంగా లక్ష్మీదేవి రూపులను పంపిణీ చేశారు. ఈ ఏర్పాట్లను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ డిసిసిబి అధ్యక్షుడు తుమ్మల బాబు ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలోకాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల ప్రకారం పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ స్థాయిలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు బి.యన్ రాజు దేవస్థానం సిబ్బంది, జనసేన కార్యకర్తలు,అధిక సంఖ్యలో మహిళలు,సేవా సిబ్బందితదితరులుపాల్గొన్నారు.

# దివ్యాంగుల కడుపులు కొడుతున్న టిడిపి ప్రభుత్వం

## సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష

కర్నూలు(విజయసారథి):తెలుగుదేశం ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్లు తొలగించి వారి కడుపులు కొడుతున్నాడని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేసిన జిలాని భాష మాట్లాడుతూ గతంలో సదరం క్యాంపులు నిర్వహించి ముగ్గురు డాక్టర్ల పర్యవేక్షణలో పరీక్షించి సర్టిఫికెట్లు మంజూరు చేస్తే, నేటి తెలుగుదేశం ప్రభుత్వం రీ వెరిఫికేషన్ పేరుతో 35 నుండి 40 సంవత్సరాల నుండి తీసుకుంటున్న దివ్యాంగుల పెన్షన్లను తొలగించడం ఎంతవరకు సమంజసమని రీ వెరిఫికేషన్ అంటూ ఇతర జిల్లాల నుంచి అవగాహన, అనుభవం లేని డాక్టర్లతో పరిశీలన చేయించి వారు భౌతికంగా పరీక్షించకుండానే దివ్యాంగ అభ్యర్థులను దూరం నుండి చూసి పంపించి వారికి ఇష్టం వచ్చినట్టు పర్సంటేజ్లు వేశారని ఇలా చేయడం వల్ల 35 నుండి 40 సంవత్సరాలుగా పెన్షన్ తీసుకుంటున్న నిజమైన దివ్యాంగులు మానసిక క్షోభకు గురై ఆత్మహత్య ప్రయత్నాలు చేసుకుంటున్నారని అనంతపురంలో ఒక దివ్యాంగుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించాడని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకముందే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రద్దు చేసిన పెన్షన్లను పునరుద్ధరించాలని కోరారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇచ్చిన పెన్షన్లను రద్దు చేయడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులను ఆదుకోవాల్సిన ప్రభుత్వమే బజారున పటిస్తే వారికి దిక్కేవరని ప్రశ్నించారు. దివ్యాంగులు పనిచేసుకోలేక పెన్షన్ల మీదనే ఆధారపడి బతుకుతున్నరని అగస్మాత్తుగా రద్దు చేయాల్సిన అవసరం ఏముందని దివ్యాంగులు పెన్షన్లు రద్దయి అవస్థలు పడుతుంటే చంద్రబాబు నాయుడు అధికార పార్టీ నాయకులు చోద్యం చూస్తున్నారని చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకొని



తొలగించిన దివ్యాంగుల పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని లేదంటే వారి కడుపులు కొట్టిన వారు అవుతారని, దివ్యాంగులకు అన్యాయం జరిగితే కాంగ్రెస్ పార్టీ వారికి అండగా నిలబడి వారికి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని కర్నూల్ కలెక్టరేట్ వద్ద దివ్యాంగులకు మద్దతుగా ధర్నాలు నిరసనలు తెలియజేస్తామని జిలాని భాష తెలియజేశారు. అనంతరం కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎన్నికల ముందు ప్రజలకు గొప్పలు చెప్పి అధికారంలోనికి వచ్చిన తర్వాత పెన్షన్లు పునః పరిశీలన పేరుతో దివ్యాంగుల పెన్షన్లను రద్దు చేయడం ఎంతవరకు సమంజసమని దొంగ సర్టిఫికెట్లు ఉంటే రద్దు చేయండి కానీ నిజమైన దివ్యాంగులకు అన్యాయం చేయవద్దని దివ్యాంగులు సమాజంలో ఎన్నో కష్టాలు, మానసిక, శారీరక బాధలు అనుభవిస్తున్నారని అలాంటి వారికి పెన్షన్ రద్దు చేసి వారిని అనాధలుగా మార్చవద్దని సమాజంలో అన్ని అవయవాలు బాగుండీ బతకడం కష్టంగా ఉన్న ఈ సమాజంలో దివ్యాంగుల పెన్షన్లు రద్దు చేసి వారి కడుపులు కొట్టవద్దని కాంగ్రెస్ పార్టీ తరపున కోరుచున్నామని అంతరత్నం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి కార్యదర్శి అబ్దుల్ హై, 11వ వార్డు ఇన్చార్జి ఎన్ సుంకన్న పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర కన్నడ సాహిత్య సమావేశంలో శ్రీ మఠం పీఠాధిపతి



.మంత్రాలయం(విజయసారథి): మంత్రాలయంలో మొదటి అంతరాష్ట్ర కన్నడ సాహిత్య సమావేశాన్ని కర్నాటక రాష్ట్రం వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామిజీ హాజరయ్యారు.ముందుగా కన్నడ సాహిత్య సమావేశ నిర్వాహకులు పీఠాధిపతికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పీఠాధిపతి జ్యోతి ప్రజ్వలన చేసి కన్నడ సాహిత్య సమావేశాన్ని ప్రారంభించారు. శ్రీ మఠం పీఠాధిపతి కి అంతర్ రాష్ట్ర కన్నడ సాహిత్య సమావేశ నిర్వాకులు ఘన సన్మానం చేశారు.కన్నడ భాష, కళ, సంస్కృతిని అభివృద్ధి చేయాలని నిర్వాహకులకు పీఠాధిపతి సూచించారు.

# గ్రామ దేవత మంచాలమ్మ కు శ్రావణ శుక్రవార విశేష పూజలు.

మంత్రాలయం(విజయసారథి): అమ్మ వారికి బంగారు హారాలతో,విశేష పుష్పాలతో అలంకరణ.తుంగభద్ర నది తీరాన వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం గ్రామ దేవత మంచాలమ్మ కు చివరి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని అమ్మ వారికి ప్రత్యేక విశిష్టమైన వారం కావడంతో అమ్మ వారి అర్చకులు నరేంద్ర స్వామి మంచాలమ్మకు వేకువ జామున నుండే విశేష పూజలు నిర్వహించారు. అందులో భాగంగా పసుపు, కుంకుమ తో అభిషేకం చేపట్టారు.అనంతరం విశేష క్షీరాభిషేకం నిర్వహించారు.అమ్మ వారికి విశేష పుష్పాలతో, సువర్ణ హారాలతో, ఆకర్షణీయంగా చూడముచ్చటగా అలంకరించారు.అనంతరం శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామిజీ శ్రీ మన్ మూలరామ పూజ కార్యక్రమం పూర్తి చేసుకోని నేరుగా అమ్మవారి గర్భాలయం కు చేరుకొని విశేష పుష్పాలను అమ్మవారికి సమర్పించారు.అనంతరం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామిజీ విశేష మహా మంగళ హారతులు చేపట్టారు. చివరి శ్రావణ శుక్రవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం అధికారులు, వరధేంద్ర స్వామి, మురళి స్వామి, అమ్మవారి ఆలయ అధికారులు రామయ్య,పూజ నిర్వాహకులు నాగారాజు గౌడ్,ప్రాణేష్ గౌడ్,పంపా గౌడు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# శేరేపాలెంలో 20 లక్షల నిధులతో ఎం.ఎల్.డి. మైక్రో ఫిల్టర్ పనులు ప్రారంభం

## ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్




నర్సాపురం ఆగస్టు 22 :ప్రభుత్వ విప్, నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ శుక్రవారం శేరేపాలెం గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించబడుతున్న 0.5 ఎం.ఎల్.డి. మైక్రో ఫిల్టర్ పనులను ప్రారంభించారు . గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు ఈ మైక్రో ఫిల్టర్ నిర్మాణం చేపట్టబడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ గారు మాట్లాడుతూ ?"ఊరి ప్రతి కుటుంబానికి ఆరోగ్యకరమైన త్రాగునీరు అందించడమే మా ముఖ్య లక్ష్యం. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి చర్యను గ్రామ స్థాయిలో అమలు చేస్తాము" అని అన్నారు.ఈ కార్యక్రమంలో నిప్పులేటి తారక రామారావు, మైల వసంతరావు, వాతాడి కనకరాజు, దూసరపూడి సత్యనారాయణ, అందే దొరబాబు, వెన్న నరేష్, లక్కు బాబి, మైల రాంబాబు, కొండేటి తాతాజీ, మైల ముత్యాలరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు కూడా పాల్గొన్నారు.

# సాంకేతిక నైపుణ్యాలతోనే యువత సాధికారిత సాధ్యం

## ఏపీ నిట్ డీన్ వీరేశ్ కుమార్

తాడేపల్లిగూడెం ఆగస్టు 22 తాడేపల్లిగూడెం, సాంకేతిక నైపుణ్యాలతోనే యువత సాధికారిత సాధ్యమని ఏపీ నిట్ డీన్ స్టూడెంట్స్ కెరీర్ అలుమ్ని అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ జీబి వీరేశ్ కుమార్ సూచించారు. ఫోర్జ్ అలుమినస్ ఆధ్వర్యంలో ఏపీ నిట్, శశి ఇంజినీరింగ్ కళాశాల భాగస్వామ్యంతో మూడు రోజులపాటు నిర్వహించనున్న ఫోర్జ్ ఇన్స్పైర్ ఏ కెరీర్ అండ్ కార్పొరేట్ ఫెస్ట్ కార్యక్రమాన్ని నిట్ విద్యా సంస్థలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరేశ్ కుమార్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో రాణించాలంటే ఆధునిక సాంకేతిక రంగంలో సమకాలీన, సృజనాత్మక ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టిసారించాలని వివరించారు. మెర్సిడెస్ బెంజ్ కంపెనీ సీనియర్ ఇంజినీర్ (బెంగళూర్) అయ్యర్ భట్టాచార్య, మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకమైనదని తెలిపారు. టి హబ్ డైరెక్టర్ (హైదరాబాద్) అవినాష్ కేదార్ మాట్లాడుతూ అంకుర పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో ప్రోత్సాహలిస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకునే స్థాయికి విద్యార్థులు ఎదగాలని వివరించారు. ఫ్యూజీ టెక్ ఉపాధ్యక్షుడు (హైదరాబాద్) చాణిక్య వేలాది మాట్లాడుతూ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలనుకుంటున్న విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్ గా వ్యవహరించిన, ట్రైనింగ్ ప్లేస్ మెంట్ సెల్ అసోసియేట్ డీన్ డాక్టర్ పి.శంకర్ మాట్లాడుతూ ఈ ఫెస్ట్ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాలలోని పలు ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన లభించటం గొప్ప విశేషమని వివరించారు. ఫోర్జ్ అలుమినస్ కంపెనీ ప్రతినిధి రేణికుంట్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రయివేటు కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు, కృత్రిమ మేధ పనితీరు, కోడింగ్ సవాళ్లు, సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్ ఇంజినీరింగ్ వంటి అంశాల గురించి వివరించారు. మొదటి రోజు హ్యాకథాన్ నిర్వహించగా, రెండో రోజైన శనివారం ప్రాజెక్టు ఎక్స్ పో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అమెజాన్, డెలాయిట్, మెర్సిడేస్ బెంజ్, ఫ్యూజీ టెక్, గూగుల్ డెవలపర్స్ వంటి 23 కంపెనీల ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలు ఇంజినీరింగ్ కళాశాలల నుంచి వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆగస్టు 30 విజయవాడలో జరగనున్న సంచార జాతుల విముక్తి దినోత్సవం విజయవంతం చేద్దాం...:

## చామకూర వీరప్ప

కర్నూలు(విజయసారథి):జై బిజెపి జై ఓబిసి ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 30 విజయవాడలో జరగనున్న సంచార జాతుల విముక్తి దినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గం కల్లూరు శ్రీనివాస నగర్ లోని బుడగ జంగాల రాష్ట్ర అధ్యక్షులు మనోహర్ మరియు జిల్లా నాయకులు కాశన్న రమేష్ దస్తగిరి సంఘం నాయకులను వారి యొక్క బహుబావులు స్థితిగతుల గురించి ఓబిసి మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చామకూర వీరప్ప ఆధ్వర్యంలో ముఖ్య అతిథి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళి నాయుడు కర్నూలు జిల్లా ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ ఉల్చాలా లక్ష్మణ్ నాయుడు హాజరు కావడం జరిగినది బుడగ జంగాల సంఘాల పెద్దల యొక్క ప్రధాన డిమాండ్ వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కులం సర్టిఫికేట్ ఇవ్వడం లేదు వారు గత పది ఏళ్ల నుంచి తీవ్రమైన పోరాటం చేస్తున్న గత ప్రభుత్వం బుడగజంగాల సంఘాలను పట్టించుకున్న పాపాన పోలేదు వారి పిల్లలు మంచిగా చదువుకొని ప్రయోజకులైతే వారికి ఎక్కడ క్యాస్ట్ సర్టిఫికేట్ రావడం లేదని ఆవేదన చెందుతున్నారు బుడగ జంగాల సంఘం ఆధ్వర్యంలో స్ఫూర్తి సంచార జాతుల పోస్టర్ విడుదల చేయడం జరిగినది బిజెపి ఆధ్వర్యంలో విజయవాడలో జరగబోయే 30వ తారీకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తామని సంఘం పెద్దలు తెలియజేయడం జరిగినది



# ఇంచార్జ్ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం

## మాధవరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలోని టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాఘవేంద్రారెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో తీసుకురావాలని, సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరిస్తానన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.



# సూపర్ సిక్స్ అంటూ ప్రచారార్భాటం

## రాష్ట్రంలో పడకేసిన వ్యవసాయ శాఖ

## రైతులకు యూరియా అందక ఆందోళన

## మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శలు

నెల్లూరు,ఆగస్ట్22: కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని గాలికి వదిలేసిందని వైసీపీ నేత, మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు సెట్టింగులు వేయించుకుని మాటలు చెప్పటం తప్ప రైతులకు చేసిందేమీ లేదన్నారు. చంద్రబాబుకు పక్కవాళ్ళ పథకాలు కాపీ కొట్టటం తప్ప కొత్త పథకాలు ఇవ్వటం తెలియదని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ పచ్చి అబద్ధాలు చెబుతున్న చంద్రబాబు.. గత ప్రభుత్వ హయాంలో రైతుల కోసం ప్రణాళికాబద్ధంగా పని చేసిన జగన్.. లాభనష్టాలు బేరీజు వేసుకోకుండా రైతుల కోసం ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు– చేశాం.. రైతులకు అనేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మాపై తప్పుడు ప్రచారం చేశారని పేర్కొన్నారు. రైతు వేషం వేసి ఒక సెట్టింగ్ క్రియేట్ చేసి మాట్లాడటం.. నాలుగు అబద్ధాలు చెప్పి రావటం తప్ప, ఇంకా ఏం చేయడం లేదన్నారు. తన లాభం తప్ప రైతులను చంద్రబాబు పట్టించుకోడు అని వైసీపీ నేత కాకాణి విమర్శించారు. రాష్ట్రంలో అసలు వ్యవసాయ శాఖ పని చేస్తుందా?.. ఒక్క పంటకు కూడా గిట్టుబాటు–ధరలు లేవు.. అతివృష్టి, అనావృష్టితో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.. పంటలు దెబ్బతిన్న చోట్ల కనీసం సమీక్షలు కూడా నిర్వహించటం లేదు.. అన్నదాతల గురించి ఆలోచించని దుర్మార్గమైన ప్రభుత్వం అని పేరు తెచ్చుకున్నారు.. చంద్రబాబు ప్రభుత్వంలో దోచుకోవడానికి మాత్రమే కూటమి నేతలు ఉన్నారు.. యూరియా పక్కదారి పడుతుందని వాళ్ల పత్రికల్లోనే వార్తలు కాకాణి గుర్తు చేశారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com